నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 17, ఫిబ్రవరి 2026 16 పేజీలు




## కార్పొరేటర్లు అంకితభావంతో పనిచేయాలి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

2వ పేజీలో..







2 లో..

# కొలువుదీరిన.. పురపాలక వర్గాలు

**అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం**
**ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసి తీరుతాం**
**నల్లగొండ మేయర్ ఏకగ్రీవ ఎన్నిక అభివృద్ధికి సంకేతమన్న మంత్రి కోమటిరెడ్డి**

ప్రభాతవార్త, నల్లగొండ ప్రతినిధి/మిర్యాలగూడ: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 17 మున్సిపాలిటీల పాలకవర్గాలు, నల్లగొండ కార్పొరేషన్ పాలకవర్గం సోమవారం కొలువుదీరాయి. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికలను అధికారులు ఆయా మున్సిపాలిటీలలో పారదర్శకంగా నిర్వహించి ప్రమాణస్వీకారం చేయించారు. కార్పొరేటర్స్, కౌన్సిలర్స్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపాలిటీల వద్ద పోలీస్ శాఖ అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ జారీచేసిన నియమ నిబంధనల ప్రకారం ఎన్నిక జరిగింది. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ గా అష్రఫ్ అలీ ఎన్నికయ్యారు.

మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్మన్గా చిలుకూరు సుధ, వైస్ చైర్మన్ గా పావని ఎన్నికయ్యారు. చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ గా పందిరి గీత, వైస్ చైర్మన్ గా గుండెబోయిన శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. దేవరకొండ చైర్మన్ గా పున్న శైలజ, వైస్ చైర్మన్ గా జూబేరియా తబసుం ఎన్నికయ్యారు. చండూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ గా దశరథ ఎన్నికయ్యారు.




2 లో..

# మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**జిల్లాలో పట్టణ పాలనపై హస్తం పూర్తి ఆధిపత్యం**
**ప్రమాణ స్వీకారంతో కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు**
**చైర్మన్ కుర్చీలన్నీ కాంగ్రెస్ ఖాతాలోకి**
**ప్రతిపక్షాలకు గట్టి ఎదురుదెబ్బ..**
**అభివృద్ధి, పారదర్శక పాలనకే ప్రాధాన్యత : కొత్త చైర్మన్లు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (ప్రభాతవార్త)

జిల్లాలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకొని, కొత్త మున్సిపల్ పాలకవర్గాలు అధికారి కంగా బాధ్యతలు చేపట్టాయి. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాలను కైవసం చేసుకుని పట్టణ పాలనపై పూర్తి ఆధిపత్యాన్ని నెలకొల్పింది. సోమవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు పదవీ ప్రమాణం చేసి, అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయింది. జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో కౌన్సిలర్లు రాజ్యాంగానికి కట్టుబడి ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తామని ప్రమాణం చేశారు. అనంతరం

# కాంగ్రెస్‌కు ‘కంటిలో ముల్లు’గా రాజగోపాల్ రెడ్డి!



**సొంత ప్రభుత్వానికే ఎమ్మెల్యే సవాల్..**
**రేవంత్ సర్కార్‌కు కొత్త తలనొప్పి!**
**ప్రభుత్వ పాలసీని ధిక్కరించి మద్యం షాపులపై ఎమ్మెల్యే డిక్టేట్!**
**కాంట్రాక్టర్ల బిల్లులపై బాంబు పేల్చిన రాజగోపాల్..**
**కాంగ్రెస్‌లో కలకలం!**
**చర్యలు తీసుకోలేని అధిష్టానం..**
**పార్టీ లోపలే రాజకీయ భూకంపం!**

2 లో..

## కొలువుదీరిన పుర పాలకవర్గాలు

### మొదటి పేజీ తరువాయి..

హాలియా మున్సిపాలిటీ చైర్మన్గా చింతల రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గా రాజా రమేష్ ఎన్నికయ్యారు. నందికొండ మున్సిపాలిటీ చైర్మన్గా గౌతమి, వైస్ చైర్మన్ గా రాజా ప్రసాద్ ఎన్నికయ్యారు. సూర్యాపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా మొరిశెట్టి నివేదిత, వైస్ చైర్మన్ గా మహమ్మద్ షఫీ ఉల్లా ఎన్నికయ్యారు. కోదాడ మున్సిపాలిటీ చైర్మన్గా ఎర్నేని కుసుమ వెంకటరత్నం, వైస్ చైర్మన్ గా దేవరపల్లి మల్లీశ్వరి ఎన్నికయ్యారు. హుజూర్నగర్ మున్సిపాలిటీ చైర్మన్ గా దొంత గాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా తన్నీరు మల్లికార్జున్ ఎన్నికయ్యారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా కొనతం చిన వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ గా నూకల సందీప్ రెడ్డి ఎన్నికయ్యారు. తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్గా ఎస్. రఘునందన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా గోవిందమ్మ ఎన్నికయ్యారు. భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ గా తంగళ్ళపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ గా పోతంశెట్టి మంజుల, యాదగిరిగుట్ట చైర్ పర్సన్ గా గుండ్లపల్లి భరత్, వైస్ చైర్మన్ గా బరిగే రమ్య, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా మోగుదాల పావని, వైస్ చైర్మన్ గా గోశిక వినయ్ ఎన్నికయ్యారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా తడక వెంకటేశం, వైస్ చైర్మన్ గా కొయ్యడ రజిని ఎన్నికయ్యారు. ఆలేరు మున్సిపాలిటీ చైర్మన్ గా బాలమణి, వైస్ చైర్మన్ గా ఆంజనేయులు ఎన్నికయ్యారు. మోత్కూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా గడ్డం స్వప్న, వైస్ చైర్మన్ గా పల్లెర్ల వెంకన్న ఎన్నికయ్యారు. నల్లగొండ కార్పొరేషన్ తో పాటు 16 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్ పర్సన్స్, వైస్ చైర్ పర్సన్ గా ఎన్నిక కాగా తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందినవారు ఎన్నికయ్యారు. ఎన్నిక అనంత రము విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తామని అందరి సహకారంతో ముందుకు సాగుతామని కొత్తగా ఎన్నికైన చైర్ పర్సన్స్, కౌన్సిలర్స్ అన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నగర అభివృద్ధికి మంచి సంకేతమని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. కార్పొరేటర్ అంతా అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా ముందుగా మేయర్ దృష్టికి అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. తనకున్న పరిచయాలతో ఢిల్లీ నుంచి నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. 700 కోట్లు రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఐక్యంగా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి అభివృద్ధిలో అంతా భాగస్వామ్యం కావాలన్నారు. పదవులు ముఖ్యం కాదని అభివృద్ధి ప్రధానమన్నారు. మూడు సంవత్సరాల లో నల్లగొండ కార్పొరేషన్ జాతీయ స్థాయి అవార్డు సాధించాలని ఆకాంక్షించారు.

నగరంలో శానిటేషన్ వ్యవస్థ సరిగా లేదని వెంటనే మెరుగుపరచాలని మంత్రి అధికారులకు సూచించారు. సూర్యాపేటలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి సూర్యాపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని కొత్తగా ఎన్నికైన చైర్ పర్సన్ అన్నారు. సంక్షేమానికి, అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చి దిద్దుతామన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సూర్యపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. ప్రజలు ఎంతో విశ్వాసంతో గెలిపించినందున వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తామన్నారు. మిర్యాలగూడ, భువనగిరి, చౌటుప్పల్, హుజూర్నగర్, నేరేడుచర్ల, చండూరు తదితర మున్సిపాలిటీలలో ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. మున్సిపాలిటీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని నూతన పాలకవర్గాలు పేర్కొన్నాయి. ప్రమాణ స్వీకారం అనంతరం బాణాసంచా కాలుస్తూ విజయోత్సవం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు.

## మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ క్లీన్ స్వీప్

### మొదటి పేజీ తరువాయి..

నిర్వహించిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న స్పష్టమైన మెజారిటీతో ఆ పదవులు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. దీంతో జిల్లాలో పట్టణ పాలనపై కాంగ్రెస్ పార్టీ పూర్తి పట్టు సాధించింది. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఆరు మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో 104 కౌన్సిలర్లు ఎన్నికయ్యారు. మోత్కూరు మున్సిపాలిటీ చైర్మన్ గడ్డం స్వప్న ,వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, ఆలేరు మున్సిపాలిటీలో చైర్మన్ గా బిజన బాలమణి, వైస్ చైర్మన్ గా అంగిడి ఆంజనేయులు, పోచంపల్లిలో చైర్మన్ గా తడక వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ గా కోయడ రాజిని శ్రీనివాస్ గౌడ్ ,భువనగిరి మున్సిపాలిటీలో చైర్మన్ గా తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల వెంకటేశం ,యాదగిరిగుట్ట మున్సిపల్ లో చైర్మన్ గా గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ,వైస్ చైర్మన్ గా బరిగేరమ్య రామచంద్రర్, చౌటుప్పల్ మున్సిపాలిటీలో చైర్మన్ గా మోగుదాల పావని రమేష్ గౌడు ,వైస్ చైర్మన్ గా గోశిక వినయ్ కుమార్ లు ఎన్నికయ్యారు. ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లను ఇప్పటివరకు ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులుగా వ్యవహరించిన అధికారులు ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నికైన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం చైర్మన్లు తమ పదవి బాధ్యతలను స్వీకరించారు.

#### సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు....

కొత్తగా ఎన్నికైన చైర్మన్లు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మున్సిపల్ కార్యాల యాలు కాంగ్రెస్ కార్యకర్తలతో కిక్కిరిసిపో యాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పూలమాలలు వేసి చైర్మన్లను ఘనంగా సన్మానించారు. పటాకులు కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ జెండాలతో పట్టణాలు కళకళలాడాయి. పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు కొత్త పాలకవర్గాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు.

#### అధికారికంగా బాధ్యతల స్వీకారం..

ప్రమాణ స్వీకారం అనంతరం కొత్తగా ఎన్నికైన చైర్మన్లు తమ కార్యాలయాల్లో అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్లు చైర్మన్లకు అభినందనలు తెలియజేసి అధికారిక పత్రాలను అందజేశారు. కార్యాలయ సిబ్బంది కూడా కొత్త నాయకత్వాన్ని స్వాగతించారు. కొన్ని చోట్ల ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు చేపట్టడం జరిగింది.

#### అధిష్టానం నిర్ణయంతో సమర్థులకు బాధ్యతలు...

చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కీలకంగా వ్యవహరించింది. పార్టీకి విధేయత, ప్రజల్లో ఆదరణ, సేవా దృక్పథం, నాయకత్వ సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని సమర్థులకే బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అధిష్టానం నిర్ణయంతో పార్టీ శ్రేణుల్లో ఐక్యత మరింత బలపడింది.

#### అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..

కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్లు మాట్లాడుతూ పట్టణాల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా మెరుగుదల, అంతర్గత రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యం బలోపేతం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శక పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

#### ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ..

మున్సిపల్ ఎన్నికల నుంచి ప్రమాణ స్వీకారం వరకు మొత్తం ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా యంత్రాంగం సంతృప్తి వ్యక్తం చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. జిల్లాలో మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిపత్యం సాధించడంతో పట్టణ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గాలపై ఉంది.

## కాంగ్రెస్‌కు 'కంటిలో ముల్లు'గా రాజగోపాల్ రెడ్డి!

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికార భారత జాతీయ కాంగ్రెస్ లో 'రెబల్ వాయిస్'గా మారారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని సొంత ప్రభుత్వంపైనే వరుసగా బహిరంగ విమర్శలు చేస్తూ కాంగ్రెస్‌ను రాజకీయంగా ఇరుకున పెట్టే పరిస్థితి తీసుకొచ్చారు. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, చేస్తున్న ఆరోపణలు పార్టీ లోపలే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో కూడా సంచలనంగా మారాయి. ప్రభుత్వ పాలసీకి ఎమ్మెల్యే 'నో'.. మద్యం షాపులపై సొంత నిబంధనలు.. మునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాల కేటాయింపుల విషయంలో ప్రభుత్వ విధానాన్ని పక్కనబెట్టి రాజగోపాల్ రెడ్డి తన సొంత షరతులను అమలు చేయాలని ప్రకటించడం సంచలనం సృష్టించింది. ప్రజలకు నష్టం జరిగే విధంగా షాపులు నడవవు.. నా నిబంధనలు పాటించాల్సిందే అంటూ ఆయన చేసిన హెచ్చరికలు ప్రభుత్వ అధికార పరిధినే సవాల్ చేసినట్లుగా మారాయి. ఈ పరిణామం అధికార యంత్రాంగాన్ని అసౌకర్యానికి గురిచేయడంతో పాటు కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారి తీసింది. కాంట్రాక్టర్ల బిల్లులపై బాంబు.. ప్రభుత్వంపై నేరుగా ఆరోపణలురాష్ట్రంలో కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లుల చెల్లింపులో తీవ్ర వివక్ష జరుగుతోందని రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా ఆరోపించడం రాజకీయ ప్రకంపనలు రేపింది. సీఎం, మంత్రుల నియోజకవర్గాలకు మాత్రమే బిల్లులు మంజూరు చేస్తున్నారని చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని నేరుగా టార్గెట్ చేసినట్లుగా మారాయి. ఈ వ్యాఖ్యలు ప్రతిపక్షానికి రాజకీయ ఆయుధంగా మారే అవకాశం ఉన్నప్పటికీ, సొంత పార్టీ ఎమ్మెల్యే నుంచే రావడం కాంగ్రెస్‌కు ఇబ్బందికర పరిస్థితిని తీసుకొచ్చింది. కాంగ్రెస్‌లో అసహనం.. అధిష్టానం మౌనం వెనుక భయం?..రాజగోపాల్ రెడ్డి వరుస విమర్శలపై కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆయనపై చర్యలు తీసుకుంటే జిల్లాలో పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందనే అంచనాతో అధిష్టానం మౌనం పాటిస్తున్నట్లు సమాచారం. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ చర్యలు లేకపోవడం కాంగ్రెస్‌లో అంతర్గత బలహీనతకు సంకేతమనే విమర్శలు వినిపిస్తున్నాయి. రేవంత్ సర్కార్‌కు కొత్త సంక్షోభం.. కాంగ్రెస్‌లో రాజకీయ వేడిసొంత పార్టీ ఎమ్మెల్యే నుంచే వస్తున్న విమర్శలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇబ్బందుల్లోకి నెట్టేలా మారాయి. ఒకవైపు మంత్రి వర్గం సీఎం నాయకత్వాన్ని సమర్థిస్తుండగా, మరోవైపు రాజగోపాల్ రెడ్డి బహిరంగ విమర్శలు చేయడం పార్టీ లోపలే విభేదాలను బహిర్గతం చేస్తున్నాయి. కాంగ్రెస్‌కు 'కంటిలో ముల్లు'గా మారిన రాజగోపాల్ రెడ్డి.. ఆయన వైఖరి పార్టీ, ప్రభుత్వానికి రాజకీయంగా పెద్ద సవాల్‌గా మారింది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కార్పొరేటర్లు అంకితభావంతో పనిచేయాలి:

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**పార్టీలకతీతంగా అభివృద్ధికార్పొరేటర్లు పేదల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలి**

**నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకొస్తా**

**రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి**

**నల్లగొండ,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నగర అభివృద్ధికి మంచి సంకేతమని, శుభ సూచికమని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు . సోమవారం నల్గొండ నగర మేయర్ కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్ ,కార్పొరేట్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నల్గొండ కార్పొరేషన్ పరిధిలోని 48 మంది కార్పొరేటర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలో ఉన్నంత కాలం కార్పొరేటర్లు ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలని మంత్రి సూచించారు. ఏ సమస్య వచ్చినా ముందుగా మేయర్ దృష్టికి, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయల ఫ్రీ కరెంటు బిల్లు చెల్లించిందని, ఒక్కో కుటుంబానికి సుమారు 50 వేల రూపాయల వరకు కరెంటు బిల్లు భారం తగ్గించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో ఎంపీగా తనకు ఉన్న పరిచయాలతో ఢిల్లీ నుంచి నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. 700 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి ఇప్పుడు మీ చేతుల్లో ఉందని కార్పొరేటర్లకు స్పష్టం చేశారు. మేయర్‌తో సమన్వయం చేసుకుని నల్గొండ నగర అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ విభేదాలు పక్కనపెట్టి అన్ని పార్టీల కార్పొరేటర్లు అభివృద్ధి కోసం ఏకమవ్వాలని సూచించారు. మూడేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండి, పూర్తిగా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. తనకు పదవులు ముఖ్యమేమీ కావని, అభివృద్ధే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గెలిచిన ప్రతి ఒక్కరూ అభివృద్ధి కోసం కృషి చేయాలని, మూడేళ్లలో నల్గొండ కార్పొరేషన్ జాతీయ స్థాయి అవార్డు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. నగరంలో శానిటేషన్ వ్యవస్థ సరిగా లేదని, వెంటనే మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎంఐఎం ఎమ్మెల్సీ ఆఫన అలీ , నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పలువురు కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవాలి

సైకాలజిస్ట్, మెమోరీ కోచ్ డాక్టర్ జి.చంద్రకళ

**కట్టంగూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త,** పరీక్షలు సమీపిస్తున్న కొద్దీ విద్యార్థుల్లో భయాందోళనలు కలగడం సహజమని, సమయాన్ని, చదవాల్సిన విషయాలను ప్రణాళికాబద్ధంగా విభజించుకొని పరీక్షలకు సిద్ధమైతే ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయవచ్చని తెలంగాణ మెమోరీ ప్రెసిడెంట్, సైకాలజిస్ట్, మెమోరీ కోచ్ డాక్టర్ జి. చంద్రకళ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో మండల విద్యాధికారి అంబటి అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థుల ప్రగతికి మార్గదర్శి – వ్యక్తిత్వ వికాస కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెంపొందించు కోవడం, వ్యక్తిత్వ వికాసం సాధించడం, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి చేపట్టవలసిన కార్యక్రమాలపై సుమారు రెండు గంటల పాటు శిక్షణ అందించారు. ప్రశ్నోత్తరాల రూపంలో నిర్వహిం చిన ఈ వినూత్న కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొన్నారు. భవిష్యత్తులో ఉన్నత



స్థాయిలో ఎదగడానికి చేపట్టవలసిన కార్యక్రమాలపై వ్యక్తిగతంగా పాటించాల్సిన క్రమశిక్షణ గురించి చాలా చక్కగా వివరించారు. అనంతరం మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ ఇలాంటి ప్రేరణాత్మక వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కొంక ఆంథోని, మహమ్మద్ అబ్దుల్ గఫూర్, చిన్ని శ్రీనివాస్, దుర్గ, శోభ, జయమ్మ, రాణి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులకి ఇష్టారాజ్యమా...

నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 16

నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలో ఆర్టీసీ ప్రహరీ గోడను ఆనుకొని ఉన్న స్థలంలో కొందరు చిరు వ్యాపారస్తులు జీవనం కొనసాగించడానికి చిన్న చిన్న వ్యాపారాలు తాత్కాలిక షెడ్లను వేసుకొని చేపడుతున్నారు. దీనిని అదునుగా చేసుకొని మరికొందరు అడ్డగోలుగా డబ్బులు సంపాదించి ఆ స్థలంలో పర్మినెంట్ షెడ్లు ఏర్పాటు చేసి స్థలాన్ని ఆక్రమించుకుని 20 నుండి 40,000 వరకు కిరాయిలకు ఇచ్చి ప్రజల ఆస్తిని దుర్వినియోగం చేస్తున్నారని నార్కెట్పల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెనిగే కనకయ్య గ్రామపంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించానని తెలిపారు. పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకుంటున్న వారిని కాకుండా ఆర్టీసీ జాగాలు కబ్జా చేసి పెర్మనెంట్ షెడ్యూల్ నిర్మించి అధిక మొత్తంలో కిరాయిలకు ఇస్తూ అక్కడ వ్యాపారాలు చేసుకునేవారు ప్రజలతో కస్టమర్లతో దురుసుగా మాట్లాడుతూ వ్యవహారం అంతా గందరగోళంగా మారిందని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి నూతన పాలకవర్గం సభ్యులు ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకుని నిజమైన అర్హులకు మాత్రమే వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ స్థలాన్ని ఆక్రమించిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇది కేవలం అనుమతించిన వారే చేసుకున్నారా లేకపోతే ఎవరైనా ఇలాగే పేర్మినెంట్ షెడ్లు వేసుకోవచ్చా అని ఆయన ప్రశ్నించారు ఇప్పటికే ఆటువంటి పర్మినెంట్లను నిర్మించిన వారు అందరి అనుమతితో చేశారా అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని అదేవిధంగా ఎవరైనా అక్కడ పర్మనెంట్ చెట్లు నిర్మించుకొని వ్యాపారం చేసుకోవచ్చా అని అడుగుతున్నారు... దీనిపై గ్రామపంచాయతీ కార్యదర్శి, పాలకవర్గం సభ్యులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి మరి.

## ఆరోగ్య సేవల నిర్లక్ష్యం విద్యార్థి ప్రాణాలకు ముప్పు..

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 16

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని యూనివర్సిటీ విద్యార్థుల ఆరోగ్యం పట్ల యూనివర్సిటీ మొండి వైఖరిని అవలంబిస్తుందని.. ఎంజి యూనివర్సిటీ ఏబీవీపీ అధ్యక్షులు హనుమాన్ చారి తెలిపారు...మహాత్మా గాంధీ యూనివర్సిటీలో హెల్త్ సెంటర్‌ను సరిగా నిర్వహించకపోవడం, విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నదని తీవ్రంగా విమర్శించారు..మ్యాథ్స్ 2వ సంవత్సరం విద్యార్థి కడుపు నొప్పితో జంక్షన్‌లో పడిపోతే కూడా, వెంటనే స్పందించాల్సిన ఏఎన్ఎం సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్ అందుబాటులో లేకపోవడం యూనివర్సిటీ పరిపాలన ఎంత నిర్లక్ష్యంగా ఉందో స్పష్టమవుతోందన్నారు.విద్యార్థుల ఫీజుల వసూలుపై ఉన్నంత శ్రద్ధ విద్యార్థుల ఆరోగ్యం మీద ఎందుకు ఉండడం లేదని ఆయన వాపోయారు.విద్యార్థుల నుంచి లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న



యూనివర్సిటీ, కనీస వైద్య సదుపాయాలు కల్పించలేకపోవడం దారుణమని మండిపడ్డారు. వెంటనే హెల్త్ సెంటర్‌లో 24 గంటల వైద్య సిబ్బంది, అంబులెన్స్ సదుపాయం ఏర్పాటు చేయాలని, ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఆందోళనలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మోహన్,సంపత్, అజయ్,శంకర్,సతీష్,మోనేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్

**కట్టంగూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త,** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ అన్నారు. సోమవారం ఆమె కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకుని రోగులతో మాట్లాడారు. ఔషధాల సరఫరా, సిబ్బంది హాజరు, శుభ్రత, వంటి అంశాలపై వైద్యాధికారి శ్వేతతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్య కేంద్రంలో అవసరమైన మందులు, యాంటీ రాబీస్, యాంటీ విషం వంటివి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా మండల వైద్యాధికారిని కోరారు. ఆసుపత్రిలో శుభ్రత పాటించడం తో పాటు తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ప్రజలు ఆరోగ్య కేంద్ర సేవలను వినియోగించుకో వాలని, చిన్న అనారోగ్య సమస్యలకే పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే చికిత్స పొందాలని ప్రజలకు సూచించారు.



## వార్డు సభ్యులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు



**కట్టంగూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త,** గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ప్రభుత్వం అందించే శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ పరిపాలన, అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకపాత్ర పోషిస్తారని శిక్షణ తరగతులలో అందుకు సంబంధించిన విషయాలను తెలుసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి స్వరూప రాణి, పర్యవేక్షకులు చలపతి, టిఏటిలు వెంకన్న, మల్లేష్, నరసింహస్వామి , సైదులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు



## శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నకాపర్తి వార్డు సభ్యులు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు తొలివిడతలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో చిన్నకాపర్తి ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘుతో పాటు గ్రామానికి చెందిన వార్డు సభ్యులు పాకాల నర్సింహ, పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, ఈరమల్ల దయాకర్, వలిగొండ కవిత సత్యనారాయణ, రొండి నర్సింహ, దేశపాక మధు, పెరిక నాగరాజు హాజరయ్యారు. గ్రామ పంచాయతీ పరిపాలన, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వ పథకాల అమలు విధానం, పనుల పర్యవేక్షణ, గ్రామ సభల నిర్వహణ వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ ద్వారా గ్రామాభివృద్ధిలో బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు పొందినట్లు వారు తెలిపారు. గ్రామాభివృద్ధి సాధనలో సమిష్టి కృషితో ముందుకు సాగేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని పేర్కొన్నారు.

## శాంతి భద్రతలు కాపాడటంలో సహకరిస్తాం

నార్కెట్ పల్లి ప్రభాకర్ ఫిబ్రవరి 16



నార్కెట్పల్లి మండలంలో ఎటువంటి నేరాలు జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ సహకరిస్తామని మండల భారతీయ జనతా పార్టీ నాయకులు నార్కెట్పల్లి ఎస్సై విష్ణుమూర్తితో అన్నారు. సోమవారం ఇటీవలి నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్కు సబ్ ఇన్స్పెక్టర్గా నియమితులైన విష్ణుమూర్తిని నార్కెట్పల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు కలుసుకుని పరిచయం చేసుకుని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కరరావు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 16** మండలంలోని చిన్న నారాయణపురం గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసి భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ కొలువుదీరిన శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి భక్తులు ముందుకు వస్తున్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దాతలు అధిక సంఖ్యలో ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడడం పట్ల ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. స్వామి దయవల్ల దాతలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామన్నారు. ఆదివారం మహాశివరాత్రి శుభ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి 10116 రూపాయలు సమర్పించి దేవస్థాన అభివృద్ధికి సహకరించిన భక్తులు నార్కట్పల్లి వాస్తవ్యులు జినుకల ఆనంద్ యాదవ్ యశోద దంపతులను దేవస్థాన పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించి వేదాశీస్సులు అందజేశారు.స్వామివారి ఆశీర్వాదాలు వారిపై వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం

### ... చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్‌గా దేవరపల్లి మల్లీశ్వరి..

**కోదాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం ఎవరికి దక్కుతుందనే దానిపై ఏర్పడిన ఉత్కంఠ ఎట్టకేలకు సోమవారం వీడింది. కోదాడ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ గా ఎర్నేని కుసుమ కుమారి నీ, వైస్ చైర్ పర్సన్ గా దేవరపల్లి మల్లీశ్వరిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. కోదాడ మున్సిపల్ పరిధిలో 35 వార్డులు ఉన్నాయి. కాగా 3 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో పట్టణ ఓటర్లు 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీకి, 5 వార్డులలో స్వతంత్ర అభ్యర్థులకు, 3 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులకు విజయాన్ని కట్టబెట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం దక్కాలంటే మ్యాజిక్ ఫిగర్ 18 రావాల్సి ఉండగా కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ




రావడంతో కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. అంతేకాకుండా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దీంతో కోదాడ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. కాగా హైదరాబాద్ శిబిరం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వయంగా బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. 35 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ పదవికి ఎర్నేని కుసుమ పేరును 14 వ వార్డు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, 15 వ వార్డు కౌన్సిలర్ షఫీ బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి దేవరపల్లి మల్లీశ్వరి పేరును 19 వ వార్డు కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా, 27 వ వార్డు కౌన్సిలర్ షాబుద్దీన్ బలపరిచారు. ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు ప్రకటించి, ప్రమాణ స్వీకారం చేయించారు. పట్టణ అభివృద్ధికి పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూచించారు. డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల నాయకత్వంలో కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని నూతనంగా ఎన్నికైన చైర్మన్ తెలిపారు. ఎన్నికల అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం నాయకులు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసుకొని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు.

## కోదాడ వార్త



# శాంతినగర్ లో మహాశివరాత్రి పర్వదినాన ఘనంగా అన్నదానం

**అనంతగిరి ఫిబ్రవరి 16 ప్రభాత వార్త:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో సోమవారం శివాలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని హిందువులు,ముస్లింలు కలిసి ఇరుమతాల వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించ డం విశేషం. ఈ కార్యక్రమంలో భాగంగా బద్ధం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికత భావనకు మతాలు అవసరం లేని విధంగా గ్రామంలో మహాశివరాత్రి సంబరాలు జరుపుకోవడం అదృ ష్టంగా భావిస్తున్నామని అన్నారు. ప్రతి ఏడు శివరాత్రి పర్వదినాన గ్రామంలో సంబరాలు నిర్వహించుకుంటున్నామని, హిందువులు ముస్లింలు కలిసి అన్నదమ్ముల మాదిరిగా ఐకమ త్యంగా పండుగ నిర్వహించుకుంటు ఉంటామని



ఆయన అన్నారు. అన్నదాన కార్యక్రమానికి ముస్లిం సోదరులు తమ వంతు సాయంగా విరాళాల రూపంలో సహకరించడం పట్ల ఆయన ఆనంద వ్యక్తం. భిన్నత్వంలో ఏకత్వం అనే మాటకు శాంతినగర్ గ్రామం నిలిచిందన్నారు. అనంతరం గ్రామంలోని ముస్లింలతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు వారితోపాటు ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని వారు ఆస్వాదించారు ఎన్నో సంవత్సరాలుగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఆలయంలో పూజ నిర్వహిస్తున్నామని కోలాట బృందాలతో భజన కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. గ్రామంలో మాదిరిగానే ప్రతి ఒక్కరూ హిందూ ముస్లిం అని విభేదం లేకుండా సర్వమత సమ్మేళనంగా ఉన్నటువంటి భారతదేశంలో ఏకధాటిగా మెలగాలని ఆయన కోరుకున్నారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాడకుప్పల ఉమా మల్లయ్య, లకారం సర్పంచ్ ఆళ్ళ నవ్య సురేందర్ రెడ్డి, స్థానిక ఉపసర్పంచ్ గరిడేపల్లి ఉమా చంద్రయ్య, మొగలాయి కోట మాజీ సర్పంచ్ లింగ రాఘవరెడ్డి, రాజమోహన్ రెడ్డి, గాయం నరేందర్ రెడ్డి, రామకోటయ్య, బద్దం వెంకటరెడ్డి రెడ్డి, కరిశ దాసు, ఆక్స్ఫర్డ్ టైలర్ పాష, లాల్ సాహెబ్, ఖాసీం, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్

### రాజేష్ హత్య కేసుపై అధికారులపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆగ్రహం..

**కోదాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార**

:దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్ర రావు స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలో ఇటీవల పోలీసు లాక్ ఆఫ్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శిం చారు. రాజేష్ తల్లి లలితమ్మతో రాజేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నుండి మంజూరైన పెన్షన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అడిషనల్ డీజీ చౌహాన్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో రాజేష్ తల్లి లలితమ్మకు అందజేశారు. అనంతరం కోదాడ ఆర్డీవో కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



కమీషన్ సభ్యులు మాట్లాడుతూ, కర్ల రాజేష్ కేసు పత్రికల్లో చూసి జాతీయ ఎస్సీ కమిషన్ సుమోటో కింద కేసు నమోదు చేసిందన్నారు. కమిషన్ కేసులో ప్రవేశించిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, రాజేష్ మృతి పై నేటి వరకు చార్జ్ సీటు ఎందుకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చార్జిషీట్ కు సమయం కోరారని కాగా కమిషన్ చార్జిషీటు వెంటనే దాఖలు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. కేసులో బాధ్యులైన సిఐపై చర్య తీసుకోవడమే కాక, ఎస్సైపై వెంటనే చర్యలు తీసుకోవాలని అడిషనల్ డీజీ, జిల్లా ఎస్పీలని ఆదేశించారు. పది రోజుల్లో రీ పోస్టు మార్టం చేసి నివేదికను అందించాలని ఆదేశిం చారు. అధికారులు జవాబు ఇవ్వకపోతే నిర్లక్ష్యపు యాక్ట్ ప్రకారం సస్పెన్షన్ తో పాటు ఆరు నెలలు జైలు ఉంటుందని హెచ్చరించారు. రాజేష్ తల్లికి పెన్షన్ మంజూరు చేయడం జరిగిం దని, మూడు రోజుల్లో ఉద్యోగం, డబుల్ బెడ్ రూ మ్ ఇల్లు లేదా ఉన్న స్థలంలో ఇల్లు కట్టుకో వడానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, మూడు ఎకరాల భూమి ఇచ్చేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అడిషనల్ డిజి డిఎస్ చౌహాన్, కలె క్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఆర్డీవో సూర్యనారాయణ, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, తదితరులు పాల్గొన్నారు.

### శివయ్య సన్నిధిలో వెల్లువిరిసిన మతసామరస్యం

**అనంతగిరి ఫిబ్రవరి 16 ప్రభాత వార్త:**

మహా శివరాత్రి పర్వదినాన కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరులు శివ భక్తులకు అన్నప్రసాదంలో పాల్గొని మతసామరస్యాన్ని చాటుకుంటు న్నారు. మండల పరిధిలోని శాంతి నగర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకున ఏర్పాటుచేసిన అన్నప్రసాదం కార్యక్రమానికి అవసరమైన మొత్తం బియ్యాన్ని అందించి మతాలకు అతీతంగా హిందు వులపై అభిమానాన్ని చాటాడు ఆ గ్రామానికి చెందిన ముస్లిం మతస్థుడు ఆక్స్ఫర్డ్ టైలర్ భాష అన్నదానానికి కావలసిన మొత్తం బియ్యాన్ని తానే అందించి అన్నదానానికి సహకరించారు. గ్రామస్తులు భాషను అభినందిం చారు. మన మతాన్ని పూజిద్దాం పరమతాన్ని గౌరవిద్దాం అనే విధంగా నడుచుకున్న ఆ వ్యక్తి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాడు. భోజన కార్యక్ర మాల్లో పాల్గొని హిందువులతో పాటు అన్నప్రసాదాలు స్వీకరించి అందరి తో పండుగ వాతావరణం లో ఆనందంగా గడిపారు.

### పెరిగిన ఉష్ణోగ్రతలు

**నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

గత రెండు మూడు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. రాత్రి వేళల్లో కొంతమేరకు చలిగా ఉన్నప్పటికీ మధ్యాహ్న సమయంలో పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. జిల్లావ్యాప్తంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విద్యుత్ వాడకం పెరిగింది. చలి నీళ్లతో స్నానం చేస్తున్నారు. హీటర్లకు పని తగ్గింది. ఉదయం 9 గంటల తర్వాత ఫ్యాన్లు వాడటం ప్రారంభించారు. దీంతో విద్యుత్ వినియోగం పెరిగింది. మహాశివరాత్రి కూడా ఈనెల 15తో పూర్తయింది. శివరాత్రి తరువాత చలి తగ్గి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఈ క్రమంలోనే మహాశివరాత్రి కి ముందు రెండు రోజుల నుండి ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ నేపద్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా నీటి సంరక్షణ చర్యలను చేపడుతున్నారు. ముందస్తు ప్రణాళికతో నీటి సమస్యను అధిగమించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ నీటిమట్టం కూడా తగ్గుతుంది. దీంతో తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇక రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం కనిపిస్తుంది.

### వేతనాలు పొందేందుకు ఇబ్బందులు

**నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

వి బి జి రామ్ జి పథకంలో కొత్త నిబంధనలు అమలు చేయడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు పొందాలంటే జాతీయ బ్యాంకులు, తపాలా కార్యాలయాల్లో ఖాతాలు ప్రారంభించాలని నిబంధన విధించడంతో గ్రామాల్లో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. కూలీల వేతనాలు జాతీయ బ్యాంకులు తపాలా కార్యాలయాల్లో ప్రారంభించిన ఖాతాల్లో జమ చేస్తామని కొత్త నిబంధన వేధించడంతో గ్రామాల్లో కూలీలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. 202526 సంవత్సరానికి సంబంధించి ఈ పథకంలో కీలక మార్పులు చేశారు. 100 పని దినాలను 125 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వేతనాల చెల్లింపులు పారదర్శకత ఉండాలని ఉద్దేశంతో జాతీయ బ్యాంకుల ఖాతాలను తప్పనిసరి చేశారు. గ్రామీణ బ్యాంకుల ద్వారా చెల్లింపులు జరిగినప్పుడు ఆధార్ లింకు లేకపోవడంతో సాంకేతిక సమస్యలు ఏర్పడి వేతనాలు సక్రమంగా అందలేదు. ఈ క్రమంలో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానంపై గ్రామాల్లో కూలీలకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఎక్కువ గ్రామాల్లో జాతీయ బ్యాంకులు లేకపోవడంతో మండల కేంద్రాలకు వచ్చి జాతీయ బ్యాంకుల్లో ఖాతాలను తెరవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కూలీలకు దూర భారం అవుతుంది. జిల్లాలో 2,49,008 ఉపాధి హామీ కార్డులు ఉన్నాయి. 5,14,430 మంది కూలీలు ఉన్నారు. క్రియాశీల కూలీలు 2,69,785 మంది ఉన్నారు. 30,61,656 పని దినాలను కల్పించారు. కొత్త నిబంధనలను తొలగించాలని పలువురు కూలీలు కోరుతున్నారు.

### ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో తొలగిన ఇక్కట్లు

**నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో అధిక లోడ్ కారణంగా 25 కే.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయింది. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. సర్పంచ్ గోసుల రాజేష్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ప్రజల ఇబ్బందులు తొలిగాయి. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

## నందికొండ మున్సిపల్ చైర్పర్సన్ గా మానస స్వర్ణ, వైస్ చైర్మన్ గోడపర్తి రాజా ప్రసాద్ ఎన్నిక

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 16



నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా మానస స్వర్ణ ఎన్నికయ్యారు.సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది.మధ్యాహ్నం కాంగ్రెస్ కౌన్సిలర్ సభ్యులంతా మున్సిపల్ కార్యాలయంలోని సమావేశం హాలుకు చేరుకోవడం జరిగింది. మొదట సభ్యులంతా కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రారంభమయ్యింది. చైర్ పర్సన్ గా మానస స్వర్ణ పేరును ఈర్ల రామకృష్ణ(9వ వ వార్డు) ప్రతిపాదించగా, గోడపర్తి రాజా ప్రసాద్ (3వ వ వార్డు) బలపరిచారు. అదేవిధంగా వైస్ చైర్మన్ గోడపర్తి రాజా ప్రసాద్ పేరును పగడాల నాగరాజు(11వ వార్డు) ప్రతిపాదించగా, పయార్డు సాగర్ బాబు (5వ వ వార్డు)నటువ నరేందర్ (2వ వార్డు) బలపరిచారు. దీంతో నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ గా మానస స్వర్ణ , వైస్ చైర్మన్ గా గోడపర్తి రాజా ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికైన చైర్ పర్సన్ మానస స్వర్ణ, వైస్ చైర్మన్ గోడపర్తి



రాజాప్రసాద్ లకు సంబంధిత ధ్రువపత్రాలను ప్రిసైడింగ్ అధికారి అందించారు. అనంతరం చైర్ పర్సన్ మానస స్వర్ణ, వైస్ చైర్మన్ గోడపర్తి రాజాప్రసాద్ ను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి నూతనంగా ఎన్నుకోబడ్డ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లను బొకేలందించి అభినందించడం జరిగింది. వీరితోపాటు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, నందికొండ మున్సిపల్ నూతన కౌన్సిలర్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అభివృద్ధి పదంలో నందికొండ మున్సిపాలిటీ.. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నందికొండ మునిసిపాలిటీ అభివృద్ధి పథంలో తీసుకెళ్లింది ప్రయత్నిస్తామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రెండేళ్లుగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ నీ అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామని చేదోడు వాదోడుగా కౌన్సిలర్లు అందరూ ప్రజల అభిమానం మేరకు పనిచేసుకుంటారని అభివృద్ధికి తోడ్పడతారని మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల కంటే ఎక్కువ మెజార్టీ నందికొండ మున్సిపల్ ఎన్నికలలో నందికొండ ప్రజలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇదేవిధంగా మీ కృషిని కొనసాగిస్తే ఇప్పుడు వచ్చిన మెజార్టీ 3400 కంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 4000 మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తారని కోరుకుంటున్నాని తెలిపారు.

## హాలియా మున్సిపాలిటీ చైర్మన్ గా చింతల చంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం



**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**

హాలియా మున్సిపల్ చైర్మన్ గా పట్టణంలోని ఏడవ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన చింతల చంద్రారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఒకటో వార్డు నుంచి ఎన్నికైన గౌనిరాజ రమేష్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు ప్రమాణ స్వీకారం చేశారు సోమవారం ఈ మేరకు హాలియా మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆరవ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు చైర్మన్ అభ్యర్థిగా చింతల చంద్రారెడ్డిని ప్రతిపాదించగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు బలపరిచారు. దీంతో ఎన్నికల అధికారి శేఖర్ రెడ్డి చంద్రారెడ్డిని చైర్మన్ గా ఎన్నికైనట్లు ప్రకటించారు. వైస్ చైర్మన్ గా ఒకటవ వార్డు కౌన్సిలర్ గౌని రాజా రమేష్ యాదవ్ పేరును 11వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ కుమార్ ప్రతిపాదించగా రెండవ వార్డ్ కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు బలపరిచారు. దీంతో వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తయింది. అంతకు ముందే ఎన్నికల అధికారి చైర్మన్గా చింతల చంద్రారెడ్డి వై చైర్మన్గా



గౌని రాజా రమేష్ యాదవ్ పేర్లను సూచిస్తూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి డిసిసి ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్ సభ్యులకు వీపు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా వ్యతిరేకంగా సభ్యులు ఓటు వేస్తే పదవి కోల్పోతారని సూచించినట్లు తెలిపారు. దీంతో వారు ఎన్నిక లాంఛనం కాగా వెంటనే నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లతో ఎన్నికల అధికారి శేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు హాలియా పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. మూడవ వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి కౌన్సిల్ సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో 11మంది కౌన్సిల్ సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ చట్టం 20 ప్రకారం నూతన సభ్యుల కమిటీ ఎన్నిక పూర్తయినట్టుగా ప్రకటించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ సతీష్ రెడ్డి, ఎస్ఐలు బండి సాయి ప్రశాంత్, ఉప్పు సురేష్ ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తాసిల్దార్ రఘు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు

### రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**

విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. సోమవారం హాలియా పట్టణంలో ఏఐఎస్ఎఫ్ నల్లగొండ జిల్లా 24 మహాసభలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి శ్వేతారణ పతాకాన్ని ఎగరవేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను అంగట్లో సర్కులాగా మార్చి పేదవాడికి అందని ద్రాక్ష లాగా చేశాయని, నేడు ప్రభుత్వ విద్య పతనం అయ్యే పరిస్థితికి వచ్చిందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం వల్ల పేదవాడికి నష్టం జరుగుతుందని అన్నారు. లౌకికవాద దేశంలో విద్యను కాషాయకరణ చేయడం సమంజసం కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ సంకల్ప అదిస్టాన్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్లో విద్యకి కేంద్ర ప్రభుత్వం పది శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30!! నిధులు కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న మాజీ నాయకులు పల్లా నరసింహారెడ్డి, పల్లా దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమరశీల పోరాటాలు నిర్వహించాలని, పేద విద్యార్థులకు న్యాయం కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు సభాధ్యక్షులు గా వ్యవహరించిన కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, మాజీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్లా యాదయ్య, పొదిళ్ల శీను, రాజేష్, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు శైలజ, శివ, వినయ్,విప్లవ్, ఉదయ్,పరమేష్, శ్రీకాంత్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జున సాగర్ వార్త

## సీఎం కప్ కరాటే పొట్టిల్లో కేజీబీవీ విద్యార్థినులు రాష్ట్ర స్థాయి కి ఎంపిక

హాలియా (తిరుమలగిరి సాగర్) ఫిబ్రవరి 16,



సోమవారం నలగొండలో జరిగిన సీఎం కప్ సెకండ్ వెర్షన్ లో భాగంగా కరాటె లో కేజీబీవీ తిరుమలగిరి సాగర్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు అత్యుతమైన ప్రదర్శనను ప్రదర్శించారు ఈ ప్రదర్శనలో భాగంగా బిలో 47 లో ఏ సింధు మొదటి స్థానంలో, బిలో 54 లో అలేఖ్య మొదటి స్థానంలో అబవ్ 54 లో ఎన్ అనూష మొదటి స్థానంలో నిలిచారు జిల్లాలో జరిగిన ఈ కరాటె పోటిల్లో మొదటి స్థానంలో నిలవడంతో పాటు రాష్ట్రస్థాయికి ఈ ముగ్గురు విద్యార్థులు ఎంపిక అవ్వడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమం లోస్పెషల్ ఆఫీసర్ కవికరాటే మాస్టర్ బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## వైభవంగా పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణం

నిడమనూరు ప్రభాతవా ఫిబ్రవరి16

మండలంలోని శివ భక్తులు ముప్పారం గ్రామంలో మహాశివరాత్రి వేడుక సందర్భంగా పార్వతి రామలింగేశ్వర స్వామి పురాతనమైన ఆలయంలో దేవతలకు సోమవారం సాంప్రదాయం ప్రకారం అంగరంగ వైభవంగా కళ్యాణం జరిగింది. భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపించుకొని మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చితమ తమ మొక్కలను తీర్చుకున్నారు. ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వీరేశం శెట్టి, కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు ఎడవల్లి వల్లబ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ మే రెడ్డి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ అల్లంపల్లి మైసయ్య, , మాజీ ఎంపీటీసీ కంచి సైదయ్య, అల్లంపల్లి కృష్ణ, అల్లంపల్లి ప్రసాద్, రాజయ్య, డాక్టర్ నాగార్జున, చెరువు చైర్మన్ కోట్ల సైదయ్య, గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**



నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సూచించారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గా ఎన్నికైన గౌని రాజ రమేష్ యాదవ్, కౌన్సిలర్లు హాలియాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి వారికి అభినందనలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు అందరిని శాలువాలతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, కౌన్సిలర్లు నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్, బొంగరాల యేసు రాజు, జబీనా మజార్, చెరుపల్లి ముత్యాలు, పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దేపావత్ ప్రసాద్, యడవల్లి మేరీ రంజిత్, ప్రముఖులు చిట్టిపోలు యాదగిరి, వీరమల్ల కృష్ణయ్య, వెంపటి శ్రీనివాస్, చింతల సైదిరెడ్డి, అశోక్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కిరణ్, ఆంజనేయులు, సాగర్ రెడ్డి, వినయ్ రెడ్డి, రామేశ్వరి, అరుణ, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవులు శాశ్వతం కాదు అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి.

**..ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.**

**చండూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్‌లో నూతంగా ఎన్నికైన చైర్మెన్,వైస్ చైర్మెన్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం,ఆత్మీయ సన్మాన సమావేశంలో సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి పాల్గొని మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లను సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదు,అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని అన్నారు.నమ్మకంతో గెలిపించిన ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు.అన్ని నియోజకవర్గాల కంటే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకపడిందని,అధికారంలో ఉన్నాం మునుగోడు అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కోరారు.హైద్రాబాద్ తరహాలో అన్ని రంగాలలో చండూరు మున్సిపాలిటిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన చైర్మెన్,కౌన్సిలర్లు పార్టీలు మారి ప్రజలను మోసం చేశారని,ఇప్పుడు గెలిచిన వారు ఎవరు పార్టీలు మారకుండా ఆత్మవిశ్వాసంతో పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాస్‌నేత,డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కలిమి కొండ పారిజాత జనార్ధన్,కోడి సుష్మ వెంకన్న,కటికం రమేష్,బుషిపాక వాసు,జెల్ల దనమ్మ శ్రీనివాస్,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,పార్టీ నాయకుల

## హస్తానికి నేస్తమైన చండూరు మున్సిపాలిటీ

**చండూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆదేశానుసారం సోమవారం మున్సిపల్ కార్యాలయం నిర్వహించిన పాలకవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్‌గా డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్‌గా భూతరాజు దశరథలు కాంగ్రెస్ పార్టీ నుండి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మ వెంకన్న,కలిమి కొండ పారిజాత జనార్ధన్,బుషిపాక వాసు,కటికం రమేష్,జెల్లా ధనమ్మశ్రీనివాస్,సీపీఐ. ప్రమాణ స్వీకరణ





అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి స్థానిక భవన్ ఫంక్షన్ హాల్ వరకు కాంగ్రెస్ పార్టీ విజయ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడిగిరిబాబు, చండూరు మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గంటసత్యం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూతరాజు ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, కాంగ్రెస్‌పార్టీ నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## మృతురాలికి నివాళులర్పించిన గౌడసంఘం నాయకులు

**చండూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్‌లో గల తొమ్మిదో వార్డులో మొగుదాల యాదమ్మ మృతి చెందారు. స్థానిక గౌడ సంఘం నాయకులు సోమవారం ఆమె పార్థివ దేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షులు బోడ లవకుమార్‌గౌడ్,మాజీ ఉపాధ్యక్షుడు నల్ల చిన్న చంద్రయ్యగౌడ్,మోగుదాల పెద్ద దశరథ గౌడ్,మోగుదాల శేఖర్ గౌడ్,సరికొండ రమేష్ గౌడ్,గురుజ మహేష్‌గౌడ్,బొల్లెపల్లి రాజుగౌడ్, తాందారి రవిగౌడ్, మోగుదాల ప్రవీణ్‌గౌడ్,మోగుదాల వెంకన్నగౌడ్, మాధగోని భరత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపల్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం




**చండూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపల్ పాలకవర్గ ప్రమాణస్వీకారం సోమవారం ఆర్డిఓ వందనపు శ్రీదేవి , మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం ఆధ్వర్యంలో చేశారు.మున్సిపల్ చైర్మన్‌గా డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్‌గా భూతరాజు దశరథ కాంగ్రెస్‌పార్టీ నుండి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బుషిపాక వాసు,కలిమి కొండ పారిజాత జనార్ధన్,జెల్ల ధనమ్మ శ్రీనివాస్,కోడి సుష్మ వెంకన్న,కటికం రమేష్,తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,సామ సుజాత యాదవ్‌రెడ్డి, కొండ్రెడ్డి మధులు మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ చండూరు మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తామని,వివాదాలకు ఎక్కడ తావు లేకుండా సమన్వయంతో పని చేస్తామని తెలిపారు.

## మున్సిపల్ కౌన్సిలర్‌గా రాజకుమారి చంద్రశేఖర్ ప్రమాణస్వీకారం

**చండూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**



ఒకటవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్‌గా సోమవారం తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధి లక్ష్యంగా, పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వందనపు శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం పాల్గొన్నారు.

## భూతరాజు దశరథకు సన్మానం



**చండూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ చైర్‌పర్సన్ కోడి శ్రీనివాస్‌లను చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ ఫౌండర్ చైర్మన్,రచయిత ఐదారి శంకర్ పూలమాల,శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఐదారి శంకర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుంచి రాజకీయ చైతన్యంతో ప్రజాసేవలో ముందుండి ప్రజలను మమేకంచేస్తూ ముందుకు సాగుతున్న భూతరాజు దశరథను గెలిపించి చట్ట సభల్లో నిలపడం శుభ పరిమాణం అని.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో వైస్‌చైర్మన్ ఇవ్వడం సంతోషకరమని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో సంగెపు శ్రీనివాసులు,సీనియర్ జర్నలిస్ట్ గంట శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## శ్రీశక్తి మహిళ సమాఖ్య భవనాలకు శంకుస్థాపన



**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి పట్టణంలో 4,కొలుముంతలపహాడ్,చిన్న అడిశర్లపల్లి,పెండ్లిపాకుల గ్రామాలలో సోమవారం గ్రామ మహిళ సమాఖ్య భవనాలకు ఎంపిడివో స్వర్ణలత, ఏపిఎం యాదయ్య,పిఆర్ ఏఈ ఇందిరలు ఆయా గ్రామ సర్పంచ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఎంపిడివో స్వర్ణలత మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పసునూరి యుగేందర్‌రెడ్డి,రమావత్ సరస్వతి రవినాయక్,ఇరిగి రామకృష్ణ,బోయిన శేఖర్‌యాదవ్,ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య,పంచాయతీ కార్యదర్శులు డాకునాయక్,సిసి రాజేశ్వరి,మహిళా సంఘాల అధ్యక్షులు బొడ్డుపల్లి ధనమ్మ,ప్రేమలత, వివోఏలు సంధ్య,శారద,లింగమ్మ,వార్డు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి

**తుర్కపల్లి ( మోటకొండూర్) ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

ఆసుపత్రి డాక్టర్, సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మోట కొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మాటూరు గ్రామంలోని పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పల్లె దవాఖానాలో అనధికారిక విధులకు గై హాజరైన ఎంపీహెచ్ఏ విజయ రాణి కి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రతిరోజు ఓపికి ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో డాక్టర్, మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా అని హాజరు రిజిస్టర్ను పరిశీలించారు .ఆసుపత్రికి వచ్చిన సోమయ్య అనే వృద్ధుడిని కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఎందుకు వచ్చారు ఏమి సమస్య ఉందని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య తన భార్యకు జ్వరం వచ్చిందని చెప్పడంతో సిబ్బంది వారి ఇంటికి వెళ్లి మందులు ఇచ్చి రావాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని ఇస్తున్నారా లేదా అని రోగులను అడిగారు. డాక్టరు సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు,వైస్ చైర్మన్ దశరథలు

**చండూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్ చైర్మన్‌గా డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ లు సోమవారం కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చండూరు పట్టణ అభివృద్ధి ధ్యేయంగా, పార్టీలకతీతంగా ,అందరి సలహాలు స్వీకరిస్తూ, సమావేశాలు నిర్వహించి ,చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దరేమే తమ కర్తవ్యం అని అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చండూరు పట్టణంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని, డ్రైనేజీ,త్రాగునీటి సమస్యలు ప్రతివార్డులో పరిష్కరించి,ఎక్కడా ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తామన్నారు.

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్‌దే విజయం

: ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీది విజయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం చిట్యాల మున్సిపాలిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం జరిగిన సమావేశం బహిరంగ సభలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ముందు ప్రతిపక్ష నాయకులు ఎన్నో మాటలు అన్నారని వారిని కనకదుర్గమ్మనే చూసుకుంటుందని అన్నారు. స్థానిక ఏడవ వార్డు ఆ వార్డు ఓటర్లకు హామీ ఇచ్చిన విధంగా దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రజల దీవెనలతో ఓటర్ల ఆశీర్వాదంతో 9 వార్డులు గెలుపొందామని పట్టణాన్ని అభివృద్ధి చేసి మాట నిలుపుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణం లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి నెలకు రెండు రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి వార్డులో తిరుగుతూ పట్టణాన్ని అభివృద్ధి చేసుకుంటామని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే గెలుపని, మున్సిపాలిటీలో ఆడబిడ్డలు బతుకమ్మ ఆడి నిమజ్జనం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని బతుకమ్మ కుంట



ను చిట్యాల మహిళలకు బహుమతిగా అందిస్తానని అన్నారు. నూతనంగా గెలుపొందిన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అంత ముందు జరిగిన ర్యాలీలో డీజే పాటలకు కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ఎమ్మెల్యే వేముల వీరేశం విజయానందంతో స్టెప్పులు వేశారు. డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత మాట్లాడుతూ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ కార్యకర్తల కష్టఫలమే చిట్యాల మున్సిపాలిటీలో 9 వార్డులలో గెలుపుని అన్నారు.




# మున్సిపల్ చైర్మన్‌గా పందిరి గీత రమేష్ ఏకగ్రీవ ఎన్నిక

చిట్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త





చిట్యాల మున్సిపల్ చైర్మన్ గా పందిరి గీత రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొదట మున్సిపల్ కౌన్సిలర్లచే జిల్లా పరిశ్రమల అధికారి సతీష్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఆరో వార్డు కౌన్సిలర్ జెర్రిపోతుల సత్యనారాయణ గౌడ్ పందిరి గీత ను చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించారు. 9వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల పరమేష్ బలపరిచారు. చైర్మన్ గా ఒకే ఒక నామినేషన్ రావడంతో ఎన్నికల అధికారి పందిరి గీత రమేష్ ను చైర్మన్ గా ఎన్నికైనట్లు ప్రకటించారు. 11వ వార్డు కౌన్సిలర్ మునగల సందీప రామ్ రెడ్డి వైస్ చైర్మన్ గా గుండెబోయిన శ్రీలక్ష్మి పేరు ను ప్రతిపాదించగా, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ కుక్కల మోహన్ బలపరిచారు. వైస్ చైర్మన్ ఎన్నికకు ఒకే నామినేషన్ రావడంతో గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు యాదవ్ ఏకగ్రీవంగా వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి సిఐ నాగరాజు, ఎస్సై రవికుమార్, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

# భక్త మార్కండేయ సంక్షేమ సంఘం తరపున సన్మానం

చిట్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, ఇతర కౌన్సిలర్లను స్థానిక భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. బిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్ పర్సన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు తోపాటు, కౌన్సిలర్లు గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, జర్రిపోతుల సత్యనారాయణ, దేశపాక లత రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, బొబ్బిలి సందీప్ రామ్ రెడ్డి లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జిల్లా మనోహర్, ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం, సభ్యులు రాపోలు లక్ష్మయ్య, వనం అంజయ్య, మూడ వేణు, మిరియాల ప్రకాష్, సంగిశెట్టి మనోహర్, మూడ వెంకటాద్రి, గంజి అంజయ్య, సూరెపల్లి సూర్య నారాయణ, మిర్యాల గోవర్ధన్, గుజ్జరి యాదగిరి, రచ్చ దామోదర్, మిరియాల నరేష్, గుజ్జరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 16





పరమశివునికి అత్యంత ప్రీతికరమైనటువంటి మహాశివరాత్రి పర్వదిన వేడుకలను నార్కట్పల్లి పట్టణంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ, ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. తెల్లవారుజామున స్వామివారి నిజాభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం శోభాయమానంగా అలంకరించిన ఆలయంలో స్వామివారు భక్తులకు దివ్య మంగళ స్వరూపంలో దర్శనమిచ్చారు. ఉత్సవాల నిర్వహణకు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖులు ఉదారంగా తమదాతృత్వంతో సహకరించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు ఆలయ చైర్మన్ మరియు అర్చకులు. పట్టణానికి చెందిన పుర ప్రముఖులందరూ, గ్రామ ప్రజలు,ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ స్వామి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నారు.

# నూతన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం

ఈనెల20వరకు ఉరుమడ్ల రైతు వేదికలో తొలి విడుత కార్యక్రమం



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని 18 గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రెండు విడతల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తొలి విడుతలో 9 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్ సోమవారం ప్రారంభించి వార్డు సభ్యులకు మార్గనిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ పరిపాలనలో వార్డు సభ్యుల పాత్ర, బాధ్యతలు, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, గ్రామ సభల నిర్వహణ, పారదర్శక పాలన వంటి అంశాలపై సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల సక్రమమైన భాగస్వామ్యం కావడం అత్యంత అవసరమని తెలుపడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమన్నారు. శిక్షణ ద్వారా వార్డు సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని, గ్రామ స్థాయిలో పారదర్శకత, బాధ్యతాయుత పాలన పాటించాలని దిశానిర్దేశం చేశారు. రెండో విడుత శిక్షణ కార్యక్రమం ఈనెల 23 నుండి 27వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి, ఎంపీవో కోటేష్, సర్పంచ్ ఫోరమ్ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, ఉరుమడ్ల సర్పంచ్ సాగర్ల భానుశ్రీభిక్షం, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివార్ల మాస కళ్యాణోత్సవం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 16

మహాశివరాత్రి పర్వదినం రోజున శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శ్రీ శ్రీ మహాలక్ష్మి నారాయణస్వామి దివ్య మాస కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం, కక్కిరేణి, రామన్నపేట, మాండ్ర, శివారులో గల చిన్న తుమ్మల గూడెం గ్రామంలో కొలువుదీరినటువంటి అనంత స్వర్ణ గిరి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం మరియు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ప్రతినెల ఆయా దేవాలయాల మూలవిరాట్లకు మాస కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ ఉంటారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో శ్రీ శ్రీ మహాలక్ష్మీ నారాయణస్వామి వారి మాస కల్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్ల కళ్యాణంలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీరామదాసు సేవా సమితి అధ్యక్షులు,ఆలయ నిర్మాణకర్త ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కక్కిరేణి,మాండ్ర,రామన్నపేట, చిన్న తుమ్మల గూడెం, నార్కట్పల్లి, చుట్టుపక్కల గ్రామాలు నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను తిలకించి తరించారు.

# ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కినందుకు గర్వపడాలి

: మండలి చైర్మన్



**చిట్యాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** మున్సిపల్ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా, కౌన్సిలర్ గా పదవి బాధ్యతలు తీసుకోవడం అంటే ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం దక్కినందుకు గర్వపడాలి అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత లతో కలిసి స్థానిక బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో నూతనంగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, నూతన కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్ట తోడుగా నిలవాలని కౌన్సిల్ పదును బాధ్యతగా నిర్వహిస్తే భవిష్యత్తులో పెద్ద నాయకులుగా ఎదుగుతారని నూతన కౌన్సిలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వనమా వెంకటేశ్వర్లు, పందిరి శ్రీనివాసులు, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడల చిన్న మల్లయ్య యాదవ్, తెరేటిపల్లి హనుమంతు, వాసా విద్యాసాగర్, వేలుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# పాస్టర్ కు ఘన నివాళులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 16** నార్కెట్పల్లి పట్టణానికి చెందిన చర్చ్ నిర్వాహకులు జయరాజు పాస్టర్ అనారోగ్యంతో ఆదివారం అకాల మరణం చెందారు. మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాసరెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. ఆయన వెంట జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్,సందీప్, విశాల్, తదితరులున్నారు.

# నల్గొండ నగర మేయర్‌గా బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి....
# డిప్యూటీ మేయర్‌గా అష్రఫ్ అలీ ప్రమాణ స్వీకారం....

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:







నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన 32 వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నల్గొండ నగర తొలి మేయర్ గా, 45వ డివిజన్ కార్పొరేటర్ గా విజయం సాధించిన అష్రఫ్ అలీ (ఆమేర్) నగర తొలి డిప్యూటీ మేయర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మేయర్, డిప్యూటీ మేయర్ ల ఎన్నికల ప్రక్రియలో రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొనారు. అనంతరం మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మేయర్ గా ఎన్నికైన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నూతన ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషితో నల్లగొండ పట్టణ నగర అభివృద్ధి మరింత వేగవతం అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. నగర తొలి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ గా కావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, నల్గొండ నగర కార్పొరేషన్ తొలి మహిళా మేయర్ గా అవకాశం కల్పించడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు పాదాభివందనాలు తెలియజేస్తున్నానని, గతంలో కౌన్సిలర్ గా పనిచేసిన అనుభవం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి పదంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సలహాలు సూచనలు తీసుకుంటూ నగరాన్ని స్మార్ట్ సిటీగా ఆయన సహకారంతో మారుస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి నిధులతో అభివృద్ధి చేస్తానని మంత్రి నాకు ఈ అవకాశం ఇవ్వడం వారికి ఎల్లవేళలా ధన్యవాదాలు రుణపడి ఉంటానని ఆమె తెలియజేశారు. అనంతరం కొత్తగా నల్గొండ నగర కార్పొరేషన్ కార్పొరేటర్లు గా ప్రమాణ స్వీకారం చేసిన ప్రతి ఒక్కరికి కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతనంగా పాలకవర్గం కొలువు తీరిన ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఫిబ్రవరి 16** సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించిన అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. హై కోర్ట్, ఎస్సీ,ఎస్టీ కమిషన్ , మానవ హక్కుల కమిషన్, లోకాయుక్తలలో పెండింగ్ లో ఉన్న కేసులను శాఖల వారీగా చదివి వాటికి వెంటనే కౌంటర్ ఫైల్ చేయాలని,కోర్ట్ కేసులను డిస్పోషల్ చేస్తే వెంటనే కలెక్టర్ కార్యాలయంలో సమాచారం సమర్పించాల్సిందిగా ఆదేశించారు.డి ఆర్ డి ఓ, మెప్మా పి డి అలాగే ఎల్ డి ఎం లు సమన్వయంతో ఇందిరా మహిళా శక్తి లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని చెప్పారు.మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఆర్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను హౌసింగ్ శాఖకు అప్పగించి వాటిని లబ్ధిదారులకు పంపిణి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.



ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 33 జిల్లా అధికారులకు 49,మొత్తం 82 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచవద్దనిఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, ,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# దేవరకొండ మున్సిపల్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్....

### ముఖ్య అతిధిగా హజరైనా ఎమ్మెల్యే బాలునాయక్.








**దేవరకొండ పిబ్రవరి 16 ప్రభాత వార్త:** దేవరకొండ మున్సిపల్ కార్యా లయంలో ఆర్డీఓ రమణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మరియు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్య క్రకమంలో పాల్గొని, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ జూవేరియా తబస్సుమ్, కౌన్సిలర్లకు పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు , వైస్ చైర్మన్ జూవేరియా తబస్సుమ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఎమ్మెల్యే బాలునాయక్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవిస్తూ,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా,అభిమానాన్ని వమ్ము కానివ్వకుండా, మరింత బాధ్యతతో, మరింత కట్టుబాటుతో పనిచేస్తాం. మున్సిపాలిటీ అభివృద్ధికి బలమైన నాయకత్వం ఏర్పడాలని ఆకాంక్షించారు.నూతన ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో దేవరకొండ పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్, ఆర్ డి ఓ రమణ రెడ్డి మరియు నూతన పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్ జి కళాశాల అధ్యాపకురాలు సరితకు డాక్టరేట్

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:





నాగార్జున ప్రభుత్వ కళాశాల జంతుశాస్త్ర విభాగంలో ఒప్పంద అధ్యాపకురాలు వాంక్ డోతు సరితకు రాజస్థాన్ కు చెందిన శ్రీ జగదీశ్ ప్రసాద్ జబర్మల్ తిబ్రేవాలా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. డా. ఇమ్రాన్ ఖాన్ పర్య వేక్షణలో "మేనేజిరియల్ కాంపిటెన్స్ అండ్ ట్రైనింగ్ నీడ్స్ పౌల్ట్రీ ఫామ్స్" అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరిశోధన ద్వారా పౌల్ట్రీ రంగంలో నిర్వహణ విధానాల మెరుగుదల, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రైతులకు అవసరమైన శిక్షణా విధానాలపై సమగ్ర విశ్లేషణ చేశారు. పౌల్ట్రీ రంగ అభివృద్ధికి, రైతుల ఆదాయ వృద్ధికి, మరియు సమర్థవంతమైన నిర్వహణ పద్ధతుల అమలుకు ఈ పరిశోధన దోహదపడనుంది. డా. సరితను వైస్ ప్రిన్సిపాళ్లు డా. రవి కుమార్, డా. అంతటి శ్రీనివాస్, పరీక్షల నియంత్రణ అధికారి డా. ముని స్వామి, విద్యాత్మిక సమన్వయ కర్త బత్తిని నాగరాజు, జంతు శాస్త్ర విభాగం అధ్యక్షులు డా. జ్యోత్స్న, తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, అధ్యాపకులు డా. జి. భాగ్యలక్ష్మి, డా. ఎ. మల్లేశం, డా. మహేశ్వరి, వెంకట్ తదితరులు అభినందించారు.

# తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాత వార్త:



ఈనెల 21, 22 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ను సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ డి. మునుస్వామి, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ ఆవిష్కరించారు. కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చదువుతున్న డిగ్రీ, పీజీ విద్యార్థులకు డ్రగ్స్ రహిత సమాజం సుస్థిర భవిష్యత్తు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు తాము రాసిన వ్యాసాన్ని సంబంధిత కళాశాల తెలుగు శాఖలో ఈనెల 19 వరకు అందజేయాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, రెండు కన్సోలేషన్ బహుమతులు హైదరాబాదులో జరిగే తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలలో అందజేయ బడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ టంగుటూరి సైదులు, డాక్టర్ వేముల వెంకటేశం, ఎన్. కోటయ్య, జి. గోవర్ధనగిరి, ఎస్. ప్రభాకర్, డి. అంజయ్య, తెలంగాణ సాహితి జిల్లా కోశాధికారి తరునోజు భీష్మాచారి, పందిరి శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

## షాపులో లేని యూరియా యాపులో ఎలా దొరుకుతుంది




**రామన్నపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

రైతులకు యూరియా మొబైల్ యాప్ లో కాకుండా ఎరువుల షాపులో అందుబాటులో ఉంచి యూరియా కొరత నివారించి రైతుల సమస్య పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరెళ్ళ నరసింహ చారి అధ్యక్షతన సోమవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలంలో యూరియా కొరత ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ అనాలోచిత విధానాలతో యూరియాను యాప్ లో అందుబాటులో ఉంచడంతో అనేక మంది గ్రామీణ రైతులకు సాంకేతికత మీద అవగాహన లేకపోవడంతో యూరియా అందడం లేదని అన్నారు. రైతులు ఎరువుల షాపుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, షాపు డీలర్లు వచ్చిన యూరియాను వెంటనే తమకు తెలిసిన వారికి మాత్రమే అందించడంతో సాధారణ రైతులకు అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన యాపు మూలంగా కౌలు రైతులు, ప్రభుత్వ భూమిలో సాగు చేసుకునే పేద రైతులకు యూరియా అందె అవకాశం లేదని , ఇప్పటికే పండించిన పంటకు కనీస గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడికి పంటలు ఎల్లక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే మరోవైపు యూరియా కొరతతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అసహనం వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.రామన్నపేట మండలంలో యూరియా కొరత నివారణ కోసం వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య,వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు,కల్లూరి నాగేష్, జంపాల అండాలు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, గన్నేబోయిన విజయభాస్కర్, గాదె నరేందర్, వేముల సైదులు,తొలుపునూరి శ్రీనివాస్, ఆవనగంటి నాగేష్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్ తాళ్లపల్లి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త

## విజయ్ కుటుంబానికి పాలకవర్గం ఆర్థిక సహాయం

**బీబీనగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



:మండల పరిధిలోని జైనపల్లి గ్రామానికి చెందిన ఉగ్గి విజయ్ ఈనెల 8వ తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామపంచాయతీ సర్పంచ్ నక్కిర్త హేమలత గణేష్ ముదిరాజ్ పాలకవర్గంతో కలిసి విజయ్ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించారు.రూ.10,000 నగదు తో పాటు 50 కిలోలబియ్యం 5 కిలోల నూనె అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొరిగాడి చంద్రమోళి గౌడ్, వార్డు సభ్యులు బెజ్జంకి అమరేందర్ రెడ్డి, తమ్మిగొండి గణేష్, దొడ్డి రజిత రమేష్, ఉగ్గి నరసింహులు, నక్కిర్త రాధికా రమేష్, మోతే కుమార్, సల్ల అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధే లక్ష్యంగా సమిష్టి కృషితో పనిచేయాలి

**భువనగిరి రూరల్, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)**



:భువనగిరి మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. సోమవారం భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన 35 మంది కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను నిర్వహించగా, 35వ వార్డు కౌన్సిలర్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్‌ను చైర్మన్‌గా, 29వ వార్డు కౌన్సిలర్ పోతంశెట్టి మంజులను వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రమాణ స్వీకారం అనంతరం అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ, మున్సిపల్ పాలనలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పరిపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

**చైర్మన్ ఎన్నిక సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత..**

.చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో 11వ వార్డు కౌన్సిలర్ గంజి శ్రీవాణి సభలో అభ్యంతరం వ్యక్తం చేస్తూ, జనరల్ మహిళా రిజర్వేషన్‌లో తాను కూడా అర్హురాలినని పేర్కొన్నారు. రాజకీయ కారణాలతో తనకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, పార్టీ విప్ జారీ అయిన తర్వాత వ్యతిరేకంగా ఓటు వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకుని, ప్రజల అభిప్రాయం మేరకే నిర్ణయాలు తీసుకున్నామని, భవిష్యత్తులో తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

**పట్టణ అభివృద్ధికి సమన్వయం అవసరం..**

.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భువనగిరి పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పారదర్శకంగా పనిచేస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల కూడా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**నాయకులకు సన్మానం, శుభాకాంక్షలు వెల్లువ..**

నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.భువనగిరి మున్సిపాలిటీలో నూతన నాయకత్వం ఏర్పడడంతో పట్టణాభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## చైర్మన్‌గా గడ్డం స్వప్న, వైస్ చైర్మన్‌గా పల్లెర్ల వెంకన్న ప్రమాణ స్వీకారం

**మోత్కూర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**





మోత్కూరు మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కొలువుతీరింది. మున్సిపల్ చైర్మన్గా గడ్డం స్వప్న సోమ నరసయ్య, వైస్ చైర్మన్ గా పల్లెర్ల వెంకన్న ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో మున్సిపల్ చైర్మన్‌గా గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్‌గా పల్లెర్ల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉదయం 10:30 గంటలకు నూతనంగా ఎన్నికైన 12 మంది కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. తొలుత కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇండిపెండెంట్ కౌన్సిలర్లచే అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారి సురేష్ బాబు పర్యవేక్షణలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ సజావుగా సాగింది. చైర్మన్ పదవికి 8వ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య, 6వ వార్డు గడ్డం స్వప్న పేరును నామినేట్ చేయగా, 7వ వార్డు కౌన్సిలర్ ఘనగాని శైలజ బలపరిచారు. చైర్మన్ పదవికి గడ్డం స్వప్న పేరుతో ఒకే నామినేషన్ దాఖలు కావడంతో, ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. వైస్ చైర్మన్ పదవికి 1వ వార్డు కౌన్సిలర్ పల్లెర్ల వెంకన్న పేరును 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న నామినేట్ చేయగా, 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి కూడా పల్లెర్ల వెంకన్న మినహా మరెవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక కూడా ఏకగ్రీవమైంది. నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలు అందజేసి, ప్రమాణ స్వీకారం చేయించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ల తోపాటు కొత్తగా ఏర్పడిన పాలకవర్గ సభ్యులను శాలువాతో కప్పి సన్మానించారు. . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రావన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ కి సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్, మాస్టర్ ట్రైనర్స్ సుధాకర్, మోత్కూర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మోత్కూర్, ఆత్మకూర్ ఎస్సైలు తమ తమ సిబ్బంది పాల్గొన్నారు

## భూదాన్ పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ గా తడక వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ గా కొయ్యడ రజినిశ్రీనివాస్ గౌడ్

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి16,ప్రభావార్త:**

పోచంపల్లి మున్సిపాలిటీ నూతన పాలకమండలి సభ్యులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేయడం జరిగింది, కాగా ముందుగా 13 వార్డులకు సంబంధించిన శ్రీరామ్ మంజుల, కొండమడుగు ఎల్ల స్వామి, రావుల జంగయ్య, పెద్దల చక్రపాణి,బత్క లింగస్వామి, కర్నాటి వరలక్ష్మి ్మ, రాపోలు కావ్య, దేవరాయకుమార్,జనుకల లావణ్య, కుడికాల అఖిల, సూరపల్లి రాధిక మున్సిపల్ అభ్యర్థులను డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది, అనంతరం మున్సిపల్ చైర్మన్ గా



తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ నివారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మోత్కూర్ ( రూరల్) ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూర్ ఏడి డాక్టర్ మోతిలాల్ కోరారు. సోమవారం మోత్కూరు మండలంపనకబండ గ్రామంలో నిర్వహించిన పశువుల గర్భకోష శిక్ష న శిబిరాన్ని సోమవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. కట్టని పశువులు ఉన్న ఎదగడానికి ఉన్న చూడు నిల్వని పశువులు మరియు ఏ కారణం తోటైనా ప శువులు కట్టని యెడల శిబిరాన్ని సద్వినియోగం రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్ ్ర నాగరాజు గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీను బి సాయి,గౌసియా, స్థానిక సర్పంచ్ లోతుకుంట్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.



# మహిళను వరించిన" మిర్యాల " మున్సిపల్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త :.**

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవికి నెలకొన్న ఉత్కంఠ కు తెర పడింది. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ పదవి జనరల్ మహిళ కేటగిరికి రిజర్వేషన్ కాగా అధికార కాంగ్రెస్ లో ఆ పదవి కొరకు పలువురి ఆశావాహుల పేర్లు తెర పైకి వచ్చి పోటీ వాతావరణం నెలకొంది. మొత్తం 48 వార్డుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ 31 వార్డ్ కౌన్సిలర్ పదవుల ని దక్కించుకోగా మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం, చైర్మన్,వైస్ చైర్మన్ కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించిన ప్రత్యేక అధికారి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలేం పాటి అధ్యక్షతన సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నూతన కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం మహోత్సవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 29వ వార్డు కౌన్సిలర్ జావేద్ గైర్హాజరు కాగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మధ్యాహ్నం 12:30 గంటలకు ఎన్నికకు అవసరమైన కోరం కొరకు సభ్యులు లెక్కించగా 31 మంది కౌన్సిలర్ సభ్యులు, ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) తో కలుపుకొని 32 మంది సభ్యులు హాజరుకాగా ఎన్నికనిర్మాణకవసరమైన కోరం ఉండడంతో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక కోసం నామినేషన్లు ఆహ్వానించగా చైర్మన్ పదవికి 31 వ వార్డు కౌన్సిలర్ చిలుకూరి సుధబాలు ఒక్కరే నామినేషన్ వేయగా ఆమెను 42 వార్డు కౌన్సిలర్ చంద్రకళ ప్రతిపాదించగా 32 వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ హామీదుద్దీన్ బలపరిచారు. ఇతర నామినేషన్లు దాఖలు కాకపోవడంతో చిలుకూరి సుధ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా



ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు. వెంటనే వైస్ చైర్మన్ ఎన్నిక కోసం నామినేషన్లు ఆహ్వానించగా 41 వ వార్డు కౌన్సిలర్ గుడిపాటి శిరీషనవీన్ నామినేషన్ దాఖలు చేయగా ఆమెను పదో వార్డ్ కౌన్సిలర్ తిరుమలగిరి గీత ప్రతిపాదించగా 15వ వార్డు కౌన్సిలర్ శ్రీజ ఆర్కే బలపరిచారు. వైస్ చైర్మన్ పదవికి గుడిపాటి శిరీషనవీన్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆమె కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం చైర్ పర్సన్ గా ఎన్నికైన చిలుకూరు సుధ బాలు, వైస్ చైర్మన్ గా ఎన్నికైన గుడిపాటి శిరీషనవీన్ ల కు ప్రత్యేక అధికారి నియామక పత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం వారిని ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహశీ ల్దార్ పి. శ్రీనివాస్, మున్సిపల్ డి ఈ వెంకన్న, ఆర్ ఓ జ్ఞానేశ్వరి, ఈఎంసి బక్కయ్యలు బొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.




## మున్సిపల్ చైర్మన్లుగా బీసీల ఎన్నిక పట్ల హర్షం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

జిల్లాలో మూడు మున్సిపాలిటీలకు బీసీలను చైర్మన్లుగా ఎన్నిక చేయడం పట్ల బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ, చండూరు, దేవరకొండ మున్సిపల్ చైర్మన్లుగా ఎన్నికైన బీసీ సామాజిక వర్గానికి చెందిన చిలుకూరి సుధ, పున్న శైలజ, కోడి శ్రీనివాస్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జనరల్ స్థానాల్లో సైతం బీసీలు పోటీపడి గెలుపొందడం శుభ పరిణామమని, భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో కూడా ఇదే తరహా చైతన్యంతో పోటీచేయాలని బీసీ లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగ సంఘం నాయకులు పసుల కాశీ యాదవ్, అంబటి శ్రీనివాస్, మెండె వెంకట్, వడ్డేపల్లి వెంకటేష్, సోమలింగం, రాంబాబు, శ్రీనివాస్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## సంత్ సేవలాల్ జయంతిని జయప్రదం చేయాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఈనెల 23న మిర్యాలగూడలో ఘనంగా జరుపుకోవాలని ఎంఎల్సీ కేతవత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని బంజారా భవన్ లో జరిగిన గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంత సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో బంజారా సోదరులు నడవాలని కోరారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పార్టీలకతీతంగా జరగనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలను వినూత్న రీతిలో చేసి సేవాలాల్ గొప్పతనాన్ని ప్రజల్లో తీసుకుపోవాలని సూచించారు. కార్యక్రమ విజయవంతనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అధికారికంగా జరిగే కార్యక్రమానికి వివిధ సంఘాల



నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, నాగు నాయక్, రవితేజ నాయక్, మానియా నాయక్, హాతిరాం నాయక్, సర్పంచులు శంకర్ నాయక్,రవి నాయక్, ఉద్యోగ సంఘ నాయకులు మాలోత్ దశరథ నాయక్, ధర్మానాయక్, తిరుపతి నాయక్, కృష్ణ కాంత్ నాయక్, సైదులు నాయక్, మక్లా నాయక్,భీమ్లా నాయక్, జనార్దన్ నాయక్ బాబు,శ్రీను నాయక్, రవీందర్ నాయక్,శ్రీహరి నాయక్,తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**అడ్డగూడూరు, ఫిబ్రవరి 16 ప్రభాత వార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని చౌళ్లరామారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సోదరుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొమ్మిడి సంజీవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా వారు సంజీవరెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు కూడా హాజరై తమ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, నేవురి ధర్మేందర్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, చౌగోని సత్యం గౌడ్, శ్రీరాముల అయోధ్య, వెంకటేశ్వర్లు, పూలపెల్లి జనార్దన్ రెడ్డి, తోట కృష్ణారెడ్డి,పోగుల నర్సిరెడ్డి, మందుల కిరణ్, తోట భాస్కర్ రెడ్డి, ఖమ్మంపార్టీ నరేష్ అవరేన్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా

**నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



గురుకుల పాఠశాల వార్డెన్ నిరక్ష్యంతో ఈతకు వెళ్లి బావిలో మునిగి మృతి చెందిన విద్యార్థి ఆకాష్ కుటుంబానికి న్యాయం చేయాలని మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.సోమవారం అఖిలపక్ష నాయకులు, మీ సంఘాలతో కలిసి భువనగిరి ఏరియా ఆస్పత్రి ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులకు పోలీసులకు ఘర్షణ వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రెండు కోట్ల ఎక్స్రేషియాతో పాటు విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని మృతికి కారకులైన అధికారులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మృతి చెందిన విద్యార్థి కుటుంబ సభ్యులు,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిజు కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి,సుభాష్, బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహలింగం యాదవ్, చిట్యాల మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, అజయ్,అంజూత్, ఆగు అశోక్,బండారి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్మల మాత పండుగ

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 16:**



హాలియా మున్సిపాలిటీ లోని నిర్మల చర్చి లో నిర్మల మాత పండుగను సోమవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నలగొండ బిషప్ ధమన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ప్రేమ, నీతి, నిజాయితీలతో సోదర భావంతో మెలగాలని తెలిపారు. స్థానిక ఫాదర్ మాదాను ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో పదిమంది గురువులు, సిస్టర్లు, వందల మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గుడి పెద్దలు చెన్ను వెంకటరెడ్డి, డొమినిక్, బాలస్వామి, గనిరెడ్డి, శౌరెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి ఆలయానికి 60 వేలు విరాళం

**తుంగతుర్తి . ఫిబ్రవరి 16. ప్రభాతవార్త.**

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయనికి గ్రామ సర్పంచ్ రమేష్ 40 వేల రూపాయల ఆర్థిక సహాయం ఇరవై వేల రూపాయల విలువ గల విద్యుత్ సామాగ్రి సోమవారం గౌడ సంఘం నాయకులకు అందజేశారు అలాగే ఉప సర్పంచ్ మహేష్ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా 5 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వర్దెల్లి లింగయ్య, వగలగాని వెంకన్న, లింగయ్య,ఉషాను, వీరయ్య ,నారాయణ సత్యనారాయణ ,సందీప్, అశోక్ ,నాగరాజు, రాము ,బిక్షం ,మల్లయ్య, మంగయ్య ,ఉప్పలయ్య ,వీరభద్రం,మహేష్ తదితరులు పాల్గొన్నారు

## సింగారం ఎస్సీ కాలనీలో అన్నదానం

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 15 ప్రభాత వార్త.**



మండలంలో సింగారం గ్రామపంచాయతీ ఎస్సీ వాడలో టిఆర్ఎస్ నాయకుడు సప్పిడి ఝాన్సీ పురుషోత్తం రెడ్డి టెంట్ హౌస్ గ్రామానికి ఉచితంగా దానం చేసి అనంతరం అన్నదా నం నిర్వహించారు బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లాల రాములు శ్రీహరి , వెంకట్ రెడ్డి పల్చం శ్రీరాములు సిద్ధులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# కొలువుదీరిన నేరేడుచర్ల పుర పాలకవర్గం

**చైర్మన్ గా చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ గా సందీప్ రెడ్డి ఎన్నిక.**
**ఎక్స్ అఫీషియో సభ్యుడిగా హాజరైన ఎంపీ రఘువీర్ రెడ్డి**
**ఎన్నిక సమావేశానికి బిఆర్ఎస్ సభ్యుల గైరాజర్**







**నేరేడుచర్ల ఫిబ్రవరి 16 ప్రభాత వార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీకి నిర్వహించిన రెండవ సాధారణ ఎన్నికలలో గెలుపొందిన కౌన్సిలర్లు సోమవారం కొలువుదీరారు, మున్సిపల్ చైర్మన్ గా కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ గా నూకల సందీప్ కుమార్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మున్సిపల్ ఇన్ చార్జ్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి శిరీష అధ్యక్షతన సమావేశం నిర్వహించారు, పిసిసి ప్రధాన కార్యదర్శిఇడుపుగంట సుబ్బారావు కాంగ్రెస్ కౌన్సిలర్లకు విప్ జారీ పత్రాలు జారీచేసి దీనికి సంబంధించిన పత్రాలను మున్సిపల్ ఇంచార్జ్ శిరీష కు సమర్పించారు, మొదట కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన కౌన్సిలర్లు యారవ లక్ష్మి, కొణతం మంజుల, నన్నెపంగా శ్రీనివాస్, నూకల సందీప్ కుమార్ రెడ్డి, తాళ్ల లావణ్య, ఇంజమూరి శ్రీకాంత్, అబ్దుల్ కలీం మహమ్మద్, బొలిశెట్టి లక్ష్మయ్య, కొనతం చిన్న వెంకటరెడ్డి లు ఊరేగింపుగా మునిసిపల్ కార్యాలయానికి వచ్చి సమావేశ మందిరంలోకి ప్రవేశించారు అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికైన కౌన్సిలర్లు గుగులోతు రవీందర్ నాయక్, దొండపాటి అప్పిరెడ్డి, వాస జ్యోతి, ఇంజమూరి వెంకటమ్మ, మహమ్మద్ షాహీన్, టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జనసేన పార్టీ నుండి ఎన్నికైన కౌన్సిలర్ అరూరు విజయలక్ష్మి లు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఊరేగింపుగా మున్సిపల్ సమావేశ మందిరానికి వచ్చారు, సమావేశానికి హాజరైన 15 మంది కౌన్సిలర్లచే సంతకాలు సేకరించి తెలుగు అక్షరాల క్రమంలో సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు, ప్రమాణ స్వీకారం అనంతరం బి ఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశ మందిరం నుండి వెలుపలికి వెళ్లిపోయారు,1230 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమావేశాన్ని నిర్వహించారు, ఈ ఎన్నిక సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతోపాటు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యుడిగా హాజరయ్యారు, మున్సిపల్ చైర్మన్ గా కొణతం చిన్న వెంకటరెడ్డిని 6 వ వార్డ్ కౌన్సిలర్ నూకల సందీప్ కుమార్ రెడ్డి ప్రతిపాదించగా, 12 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ కలీం బలపరిచారు, వైస్ చైర్మన్ గా నూకల సందీప్ రెడ్డి ని 4 వ వార్డ్ కౌన్సిలర్ కొనతం మంజుల ప్రతిపాదించగా, 13వ వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి లక్ష్మయ్య బలపరిచారు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు ఒక్కొక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇంచార్జ్ శిరీష ప్రకటించారు, నూతన పాలకవర్గం సమావేశం ఎన్నిక సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, మేనేజర్ యాకూబ్ పాషా, ఎన్నికల మాస్టర్ ట్రైనర్లు మేకల సందీప్, జి దయాకర్, ఊటుకూరి పద్మనాభంలు నిర్వహించగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఎస్ఐ రవీందర్ లు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా గెల్లి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుంకరి శివరాం యాదవ్ నియామకం





**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఆర్యవైశ్య యువజన నాయకుడు, గెల్లి రవి, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుంకరి శివరాం యాదవ్ లను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య సోమ వారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పార్టీ ప్రధాన కార్యదర్శిగా తేజావత్ రాజా నాయక్, జాయింట్ సెక్రటరీగా గంజి శివ లను నియమించారు ఆర్యవైశ్య సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం పట్ల సర్వత్రా హర్షాతి రేకాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఈ విషయంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రముఖులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో ఈ నియామకం జరగటం పట్ల సంతోషం వ్యక్తం చేసి ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నా రు. యాదవ సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు సుంకరి శివరాం యాదవ్ ను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిం చడం పట్ల యాదవ సామాజిక వర్గం నేతలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. నూతనం గా పట్టణ పార్టీ అధ్యక్షుడిగా నియమించ బడిన గెల్లి రవి మాట్లాడుతూ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులకు సంక్షేమ పథ కాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. తమనియామకానికి కృషి చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, ఇతర జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతలకు గెల్లి రవి, సుంకరి శివరాం యాదవ్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ గా తన్నీరు మల్లికార్జున్ ల ప్రమాణ స్వీకారం







**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :** హుజూర్ నగర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి 20వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ గా 21 వ వా ర్డు నుంచి గెలుపొందిన కన్నీరు మల్లికార్జునరావు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మున్సిపాలిటీ నుంచి గెలుపొందిన 28 వార్డుల కు చెందిన కౌన్సిలర్ విజేతలను ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మున్సి పల్ చైర్మన్ వైస్ చైర్మన్ల ఎన్నిక నిర్వహించారు. నూతన చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావులు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులు సహకారంతో హుజూర్ నగర్ మున్సిపాలిటీ జిల్లాలో ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చుదిద్దుతామని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా అందరు కౌన్సిలర్లను పార్టీలకతీతంగా కలుపుకొని పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక కార్యచరణ తో ముందుకెళ్తామన్నారు. తమకు పదవీ బాధ్యతలు అప్పగించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి సహకరించిన కౌన్సిలర్లు అందరికి ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా 25 వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి ను నియమించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కౌన్సిలర్లు మోదాల కామేశ్వరి, కోడి జ్యోతి, సులువ నాగలక్ష్మి, దొంతి రెడ్డి పద్మ, ఎరగాని సుష్మ మురళి, శీలం నాగమణి, వల్లెపు నాగరాజు, కోలా ఉదయభాను, బొల్లెద్దు ధనమ్మ, చెనగాని సైదులు, పులిచింతల వెంకటరెడ్డి, అమరవరపు ప్రవీణ్, చిన్న పంగు సావిత్రి, దగ్గుబాటి కవిత బాబురావు, నల్లగొండ సుజాత, చిట్టి పోతుల భద్రమ్మ, బెల్లంకొండ సంధ్య, జక్కుల మల్లయ్య, వల్లపు దాసు కృష్ణ, అమరబోయిన ఊహ, అట్లూరి మంజుల, ఎడ్ల విజయ్, బెల్లంకొండ లలిత శ్రీనివాస్, పండు ప్రసాద్ గౌడ్, నందిగామ శ్రీనివాస్, రెవిన్యూ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం

### భారీ ర్యాలీ



**నేరేడుచర్ల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీ నుండిఎన్నికైన నూతన పాలకవర్గ సభ్యులచే సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించి ఊరేగింపు చేశారు, మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు యారవ లక్ష్మి, కొణతం మంజుల, నన్నెపంగా శ్రీనివాస్, తాళ్ల లావణ్య, ఇంజమూరిశ్రీకాంత్, అబ్దుల్ కలీం అహ్మద్, బొలిశెట్టి లక్ష్మయ్యలు ప్రమాణ స్వీకారం అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి వేల పలికి రాగానే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ప్రధాన కూడలి వద్ద కు బాణసంచాతో ఊరేగింపు నిర్వహించారు, ఈ ఊరేగింపులో నేరేడుచర్ల పట్టణ మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## అటెండర్‌గా చేసిన చోటే.... గిర్దావర్‌గా విధుల్లో చేరిన మనోరంజన్



**.పాలకీడు ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** పాలకీడు మండల రెవెన్యూ కార్యాలయంలో ఆఫీసు సిబ్బందిగా 4 సంవత్సరాల పాటు సేవలందించి. తన ఉన్నత విద్యార్హతతో ప్రమోషన్ పై హుజూర్నగర్ ఆర్డీఓ ఆఫీసులో మరో నాలుగేళ్లు జూనియర్ అసిస్టెంట్ గా చేసి. ప్రమోషన్ పై సీనియర్ సహాయ కులుగా కోదాడ ఆర్డీఓ ఆఫీసులో చేస్తూ. డిప్యూటేషన్ పై తాను ఆఫీసు బాయ్ గా పని చేసిన పాలకీడు రెవెన్యూ కార్యాలయంలో గిర్ధావర్ గా విధుల్లో చేరారు. అటెండర్ నుంచి అధికారి కావడానికి తన విద్యార్హతే కారణమని,విధి నిర్వహణలో స్వార్థ,రాగ ద్వేషాలు లేకుండా ప్రజలకు సేవలందిస్తానని మనోరంజన్ అన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**నేరేడుచర్ల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నేరేడుచర్ల లోని అన్న పూర్ణ విశ్వేశ్వర ఆలయం, మండలంలోని సోమప్ప దేవాలయంలో కన్నుల పండువగ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు, ఆదివారం అర్ధరాత్రి చారిత్రాత్మక సోమప్ప దేవాలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, వేద పండితులు ఇరువంటి శ్రీపాదశర్మ ల ఆధ్వర్యంలో శ్రీ బృగుమాలిక సోమేశ్వర స్వామి దివ్య కళ్యాణం, స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో జరిపారు, మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉన్న భక్తులు, పలు గ్రామాల నుండి కళ్యాణ ఉత్సవాలను వేలాదిమంది భక్తులు తిలకించడానికి రావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి, ఓం నమశ్శివాయ, హర హర శంభో శంకర, శివనామ స్మరణతో భక్తులు పరవశించి పోయారు, కళ్యాణానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ లు రాచకొండ రామకోటేశ్వరరావు, చిత్తనూరి సత్యనారాయణ లు కావలసిన ఏర్పాటను పర్యవేక్షించారు

# ఆలేరు మున్సిపాలిటీలో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవం

**ఆలేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీలో జరిగిన రెండవ సాధారణ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆలేరు మున్సిపల్ 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రావడంతో, పూర్తి ఫోరం అవసరం లేకుండానే ఏడు స్థానాలను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు, బీజేపీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు ఈ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక ఎన్నికల అధికారి, ఆర్‌డిఓ కృష్ణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు: 2వ వార్డు: వానరసి మరియ మ్మ6వ వార్డు: అంగిడి ఆంజనేయులు 7వ వార్డు: బీజాన





బాలమణి 9వ వార్డు :పస్తాం ఆంజనేయులు 10వ వార్డు: మల్లెల సరి త11వ వార్డు: జుకంటి సంపత్ 12వ వార్డు: జెట్టా నీర జప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. చైర్మన్‌గా బీజాన బాలమణిని జట్టా నీరజ ప్రతిపాదించగా, వానరసి మరియమ్మ బలపరిచారు. అలాగే వైస్ చైర్మన్ పదవికి అంగిడి ఆంజనేయులను పస్తం ఆంజనేయులు ప్రతిపాదించగా, జుకంటి సంపత్ బలపరిచారు. అనంతరం ఎన్నికల అధికారి చైర్ పర్సన్ గా బీజాన బాలమణి, వైస్ చైర్మన్ గా అంగిడి ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ ఆంజనేయులు, ఏఆర్ఓ దూడల వెంకటేష్, మేనేజర్ జగన్, సిబ్బంది యాదగిరి, జైన్, బాలకుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీ సుందర పట్టణంగా తీర్చిదిద్దుతా...

**ఆలేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం కట్టుబడి పనిచేస్తుందని నూతన మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఆమె పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారోత్సవం సంద ర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన విశ్వా సాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శకంగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్లను





అభినందించారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి ప్రాధాన్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులుగా పని చేస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి సమిష్టి కృషితో పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్లు వానరసి మరియమ్మ, పస్తం ఆంజనేయులు, జుకంటి సంపత్, మల్లెల సరిత, జెట్టా నీరజ, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, ఈసారపు యాదగిరి, మాజీ ఎంపీపీ గందమాల అశోక్, పట్టణ అధ్యక్షులు ఎం.ఏ. ఏజాజ్, కండ్రాజ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్‌గా వాణి భరత గౌడ్,

### వైస్ చైర్మన్ గా బరిగే రమ్య ఏకగ్రీవ ఎన్నిక...

**. బొమ్మలరామారం (యాదగిరిగుట్ట) ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

గతంలో మాదిరిగా కాకుండా యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా జరిగింది. సోమవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయం లో జరిగిన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ల్లో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గా గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్మన్ గా బరిగే రమ్య రామచందర్ లు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన కాంగ్రెస్ బిజెపి సిపిఐ పార్టీల కౌన్సిలర్లను ఎన్నికల అధికారి నాగిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లు ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి భారీ ఊరేగింపులతో చేరుకున్నారు. గెలిచిన సభ్యులు 8 మంది కాంగ్రెస్ పార్టీకి చెందగా ఇద్దరు బిజెపికి చెందినవారు ఒకరు బిఆర్ఎస్ సభ్యులు ఒకరు సిపిఐ పార్టీకి చెందిన కౌన్సిలర్లను ఎన్నికల అధికారి నాగిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. యాదగిరి గుట్ట మున్సిపల్ చైర్మన్ గా 10 వ వార్డ్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ( కాంగ్రెస్)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా 3 వ వార్డు కౌన్సిలర్ బరిగే రమ్య ( కాంగ్రెస్)ఎన్నికయ్యారు. .కాగా చైర్మెన్ అభ్యర్థిని 11 వ వార్డు కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ ప్రతిపాదించగా 7 వ వార్డ్ కౌన్సిలర్ పెలిమెల్లి లావణ్య బలపర్చారు. వైస్ చైర్మన్ అభ్యర్థిని 2 వ వార్డు కౌన్సిలర్ బూడిద మధు ప్రతిపాదించగా 9 వ వార్డు కౌన్సిలర్ సాదునేని







ధనలక్ష్మి బలపర్చారు. యాదగిరిగుట్ట మున్సిపల్ నుండి బిఆర్ ఎస్ నుండి ఏకైక కౌన్సిలర్ ఎన్నికైన పేరబోయిన సత్యనారాయణ కాంగ్రెస్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముందు ఎన్నికల అధికారి నాగిరెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నుంచి విప్పుగా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేరు ప్రతిపాదించి నట్టు ఆదేశం అందిందని ఆయన తెలిపారు. ఎన్నికైన చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత గౌడ్ వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్ లతో ఎన్నికల అధికారి నాగిరెడ్డి చైర్మన్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ గా వాణి ఇంగ్లీషులో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఇద్దరికీ నియామక పత్రాలను అందజేశారు. చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నికకు ముందు బిజెపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేయడం కోసమే రుపు. అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ బాధ్యతలను అప్పగించినట్టు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చైర్మన్ వైస్ చైర్మన్ లతోపాటు కౌన్సిలర్లను సత్కరించి అభినందించారు. అన్నీ తానై అనుకున్నది అనుకున్నట్టు జరిగేలా చక్రం చెప్పిన బీర్ల ....... ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికల్లో అన్ని తానై అనుకున్నది అనుకున్నట్టు జరిగేలా పావులు కలిపి సక్సెస్ అయ్యారు. ఎన్నికల నగర మోగినప్పటి నుండి చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక వరకు ప్రతిరోజు ప్రత్యేక శ్రద్ధతో ఆయన అడుగులు వేశారు. అభ్యర్థుల ఎంపిక ఎదుటి పార్టీల వారిని చిత్తు చేసే విషయంలో నిత్యం కసరత్తు చేశారు. అందులో గెలిచే అభ్యర్థుల కు టికెట్ ఇవ్వడం పోటీ వచ్చిన వారిని నచ్చజెప్పడం, తనదైన శైలిలో ప్రచారం, గతంలో భంగపడి చైర్మన్ పదవి దక్కకుండా పోయిన గుండ్లపల్లి వాణి కౌన్సిలర్ ఎన్నిక ఏకగ్రీవం అయ్యేలా చర్యలు తీసుకోవడం, అత్యధిక మెజారిటీ సీట్లు కాంగ్రెస్కు వచ్చేలా ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ సైన్యం సహకారం తీసుకోవడం, ఎన్నికల ప్రచారంలో పరిస్థితులను బట్టి అవసరమైన పెద్దలను రంగంలోకి దించడం, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు వివరిస్తూ ఎదుటి పార్టీల తప్పులను ఎత్తి చూపుతూ మూడింట రెండు వంతుల ఓట్లను కాంగ్రెస్ ఖాతాలోకి చేరేలా బీర్ల కృషి వల్ల సత్ఫలితాలు లభించాయి. ఇలా ప్రభుత్వ విప్ బీర్లు ఐలయ్య సిపిఐ సిపిఎం పొత్తుతో ప్రజల్లోకి వెళ్లడం కూడా మరింత అనుకూలమైపోయింది. ఇలా బీర్ల ఐలయ్య మున్సిపాలిటీ ఎన్నికల్లో పట్టిందల్లా బంగారం అయినట్లయినది. దీంతో ఆలేరు నియోజకవర్గంలో రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల నాయకులకు బీర్ల ఐలయ్య మంచి టానిక్ అందజేశారు.




## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

**తుర్కపల్లి ,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలంలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి సోమవారం తెలిపారు. మొదటి విడత ఈనెల 17 నుండి 21 తేదీ వరకు 133 మంది సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, రెండవ విడత 23 నుండి 27 తేదీ వరకు 132 మంది సభ్యులకు మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు, ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .మొదటి విడత బబ్లు నాయక్ తండ, బద్దూ తండ ,బిలియా నాయక్ తండ ,చిన్న లక్ష్మాపురం,చౌక్ల తండ, దత్తాయిపల్లి, దయ్యం బండ తండ, ధర్మారం, గంధ మల్ల, గొల్లగూడెం, గోపాలపురం, బుజ్జవానికుంట తండ , ఇబ్రహీంపురం, ఇంద్రనగర్, జేతురాం తండ, మల్కాపురం, తుర్కపల్లి రెండో విడత కొండాపురం , మాదాపురం,,కోనాపురం, మోతీరామ్ తండ,ములకలపల్లి, నాగాయపల్లి, పల్లె పహాడ్, పెద్ద తండ ,రామోజీ నాయక్ తండ, రాంపూర్ తండ, రుస్తాపురం ,తిరుమలపురం, వాసాలమర్రి ,,వీరారెడ్డిపల్లి ,వేల్పుపల్లి, వెంకటాపురం, గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు

## పెద్దప్నట తో సింగారంలో ఉత్సవాలు

**రాజపేట ఫిబ్రవరి 16 ప్రభాతవా**

రాజాపేట మండలం సింగారం గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం పలు విశేష కార్యక్రమాలు జరగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం రుద్ర హోమం పూర్ణాహుతి పెద్దపటం అన్న ప్రసాద వితరణ వాహన పూజ అనంతరం ఎడ్లబండ్లు ఆలయం చుట్టూ తిరగడం పద్మశాలి సంఘం వారిచే ఊరేగింపు సేవ అనంతరం ఒగ్గు కళాకార బృందం చే ఒగ్గు కథ కార్యక్రమాలు జరిగాయి. సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించారు గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక దుకాణాలు వెలిశాయి. ప్రధాన అర్చకులు మామిడాల రోహిత్ ఆచార్యులు అర్చకులు కొక్కొండ నరసింహ చారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు చైర్మన్ కర్ల కర్ణాకర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు ఆకుల శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ బోనాల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గుర్రాల నరేష్ యాదవ్ సహాయ కార్యదర్శి తుమ్మల భూపాల్ రెడ్డి కోశాధికారి గుర్రాల బిక్షపతి ఇతర కమిటీ సభ్యులు, సర్పంచి పండరీ ప్రమీల ఉపసర్పంచి కొవ్వూరి కర్ణాకర్ రెడ్డి వార్డు సభ్యుల, గ్రామ పెద్దలు దాతల సహకారంతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

## రాజపేట ఆడపడుచుకు దక్కిన చైర్మన్ పదవి

**రాజాపేట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

రాజాపేట మండలం నరసాపురం గ్రామ ఆడబిడ్డ బాలమణి ఆలేరు



మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యమ్మ బీరప్ప లక్ష్మీల పెద్ద కూతురు అయిన బీజన భాస్కర్ బాలమణి కాంగ్రెస్ పార్టీ తరఫున చైర్మన్ పదవి దక్కించుకున్నారు. బీరప్ప నివాస గృహంలో సంబరాలు నెలకొన్నాయి. బాలమణి సోదరుడు ఎమ్మ నాగరాజు చైర్మన్ గా ఎన్నిక కావడంతో తన సోదరి బాలమణి తో పాటు బావ భాస్కర్ లను ప్రత్యేకంగా సత్కరించారు అభినందించారు. చైర్మన్ గా అవకాశమిచ్చిన ఆలేరు కౌన్సిలర్లకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు నాగరాజు కృతజ్ఞతలు చెప్పారు.

# సూర్యాపేట వార్త

## మున్సిపాలిటీ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం




**సూర్యాపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలోని సూర్యాపేట మున్సిపాలిటీ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం సోమవారం నాడు స్థానిక మునిసిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్నిక అధికారి సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు, సహాయ ఎన్నిక అధికారి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా కౌన్సిలర్ గా ఎంపికైన గౌరవ సభ్యులు ఉదయం 10 :45 నిమిషములకు మీటింగ్ హాలుకు హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ రిజిస్టర్ లో ఎన్నికలలో విజయం సాధించిన 48 మంది గౌరవసభ్యుల పేర్లను నమోదు చేసుకుని, సంతకాలు సేకరించారు. అనంతరం 48 మంది సభ్యుల చేత ముందుగా సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎన్నిక అధికారులు వారికి శుభాభినందనలు తెలిపారు. అనంతరం మాస్టర్ ట్రైన ర్ చే చైర్మన్ ఎన్నిక, వైస్ చైర్మన్ ఎంపికపై నూతనంగా ఎంపికైన కౌన్సిలర్లకు అవగాహన కల్పించారు. అనంతరం 12:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు .చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత 46 వ వార్డు పేరును గుణగంటి హేమ 44వ వార్డ్ సభ్యురాలు ప్రపోజ్ చేశారు. వీరికి 31 మంది కాంగ్రెస్ సభ్యులు. ముగ్గురు ఇండిపెండెంట్ సభ్యులు చేతులెత్తి ఆమోదం తెలిపారు. వైస్ చైర్మన్ గా మహమ్మద్ షఫీ ఉల్లా 41వ వార్డు పేరును నాగుల శ్రీనివాస్ 33వ వార్డునామ అరుణ 30వ వార్డు లు ప్రపోజ్ చేశారు, వీరికి 31 మంది కాంగ్రెస్ సభ్యులు ముగ్గురి ఇండిపెండెంట్ సభ్యులు చేతులెత్తి ఆమోదం తెలిపారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఎకగ్రీవమైనది. అనంతరం చైర్మన్ మొరిశెట్టి నివేదిత, వైస్ చైర్మెన్ మహ్మద్ షఫీ ఉల్లా లకు, ఎన్నిక అధికారులు ఆర్డిఓ వేణుమాధవరావు సహాయ ఎన్నిక అధికారి సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి లు పుష్పగుచ్చాలను అందించి, శాలువాలతో సత్కరించి శుభాభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రేయిని రమేష్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా శివ-పార్వతీ దేవిల కళ్యాణం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)**



:మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం రాత్రి శివ-పార్వతీ దేవిల కళ్యాణాన్ని భక్తులు కనులపండువగా నిర్వహించారు. అర్వపల్లిలో చిన్నకొండపై ఉన్న శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉపవాసదీక్షలు పాటిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ధర్మకర్తలు పులిచర్ల యోగి ఆధ్వర్యంలో కొండపై స్వామివారి-అమ్మవారి కళ్యాణం వైభవంగా నిర్వహించి, లోకక్షేమం కోసం అక్షి ంతలు పంచారు. శివనామస్మరణతో కొండ పరిసరాలు మారుమ్రోగగా, పులిచర్ల వంశస్థులు సహా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొలువుదీరిన తిరుమలగిరి మునిసిపల్ పాలకవర్గం

**తిరుమలగిరి ఫిబ్రవరి16 ప్రభాతవార్త.**
తిరుమలగిరి మునిసిపాలిటి రెండో పాలకవర్గప్రమాణస్వీకార కార్యక్రమం, చైర్మన్, వైస్ చైర్మన్ ళ ఎంపిక ప్రశాంతంగా ముగిసింది. సోమవారం తిరుమలగిరి మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ పత్యేక ఆదికారి డిపిఓ యాదగిరి కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి మునిసిపాలిటి ఎన్నికల్లో 15 స్థానాలల్లో పోటీచేసిన బిఆర్ఎస్ అత్యదికంగాముందుండే బీఆర్ఎస్ తరపున చైర్మన్ అభ్యర్థిపై ప్రకటించారు . ఎన్నికల కౌంటింగ్ అనంతరం బీఆర్ఎస్ తరపున గెలిచిన 10మంది కౌన్సిలర్లతో క్యాంపు వెళ్లారు. ప్రమాణీస్వీకార, చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక కార్యమ క్రమానికి నేరుగా 11.00 గంటలకు 9మంది వార్డు సభ్యులతో వచ్చారు. వీరిలో 4వ వార్డు కౌన్సిలర్ గైర్హాజరయ్యారు. అయింది మరియు కాంగ్రెస్ తరపున గెలిచిన ఐదుగురు కౌన్సిలర్లు కూడా ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుకాకుండా దూరంగా ఉన్నారు. కార్యాలయానికి చేరుకున్న కౌన్సిలర్లతో మొదటగా వార్డుల వారిగా ప్రమాణస్వీకారాలు చేయించారు. కోరం పూర్తిస్థాయిలో ఉండడంతో 12.30 నిమిషాలకు చైర్మన్ ఎన్నిక ప్రారంబించారు. చైర్మన్ గా సంకెపల్లి రఘునందన్రెడ్డి పేరును, 15వవార్డు కౌన్సిలర్ పత్తేపురం త్రిశూల్ ప్రతిపాదించాడు. 10వవార్డు కౌన్సిలర్ భూక్యా యాకూబ్ నాయక్ బలపరిచారు. పోటీలో ఎవరూ లేకపోవడంతో చైర్మన్ గా సంకెపల్లి రఘునందన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మన్ అభ్యర్థిగా 11వ వార్డు కౌన్సిలర్ ఎల్సోజు గోవిందమ్మ పేరును. 3వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల



సోమలక్షి ్మ ప్రతిపాదించగా, 13వవార్డు కౌన్సిలర్ సంకెపల్లి జ్యోతి బలపరిచగా, పోటీలో ఎవరూలేక పోవడంతో ఏకగ్రీవంగా ప్రకటించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ల చేత ప్రమాణస్వీకారం చేయించి, శాలువాలు కప్పి, శుబాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామచందర్రావు, తహసీల్దార్ హరిప్రసాద్, తదతరులు పాల్గొన్నారు.పటిష్ట బందోబస్తుమునిసిపల్ చైర్మన్, వైస్ ఛైర్మన్ ఎంపిక నేపథ్యంలో డిఎస్పీ నరసింహాచారి ఆధ్వర్యం లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టబందోబస్త్ నిర్వహించారు. ముందస్తుగా మునిసిపల్ కార్యాలయంలో వెళ్లే దారిలో బారికేడ్లు పెటి, జనాలను లోపలికి రానియ్యకుండా అనుమతులు ఉన్న వారిని మాత్రమే లోపలికి రానిచ్చారు. ఆయన వెంట నాగారం సిఐ నాగేశ్వర్రావు, ఎస్సై గుత్తా వెంకటరెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## పాఠశాలల్లో డిఫ్తీరియా,ధనుర్వాతం ప్రత్యేక వ్యాక్సినేషన్




**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 16 (ప్రభాత వార్త):**
అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పాఠశాలల్లో 10, 16 సంవత్సరాల పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం నివారణ వ్యాక్సిన్‌ను ప్రత్యేక కార్యక్రమం ద్వారా అందజేస్తూ, మొత్తం 171 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. కంఠసర్పి, ధనుర్వాతం వంటి వ్యాధులను ఈ వ్యాక్సిన్ సమర్థంగా నిరోధిస్తుందని వైద్యాధికారి డా. భూక్య నాగేష్ నాయక్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, ఆరోగ్య పర్యవేక్షకురాలు వేల్పుల లలిత, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విహారయాత్రలతో విద్యార్థులకువిజ్ఞానం

**తుంగతుర్తి. ఫిబ్రవరి 16. ప్రభాతవార్త.**



విహారయాత్రల విద్యార్థులకు విజ్ఞానానికి దోహదపడతాయని ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామ నరసమ్మ అన్నారు. సోమవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని చారిత్రక ప్రదేశాలను చూపించి మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలైన సాలార్జంగ్ మ్యూజియం, నెహ్రూ జూలాజికల్ పార్క్, శిల్పారామం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, మహాత్మా గాంధీ టెంపుల్ వంటి ప్రదేశాలను విద్యార్థులకు చూపించారు. ఈ విహారయాత్రలతో విద్యార్థులకు వినోదంతో పాటు పుస్తకాల్లో పొందుపరిచిన చారిత్రక ప్రదేశాల ప్రాధాన్యతను తెలుసుకున్నారని తెలిపారు. విహారయాత్రలతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ విహారయాత్ర లో ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు,గట్టు మాధవి,బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విన్రిక, మాలోతు కృష్ణ, రామనబోయిన మోనిక, అబ్బగాని మంజుల, శిలోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడదకు చెక్

### ఉపసర్పంచ్ రూ.20వేల సాయం

**మోతె ఫిబ్రవరి 16 ప్రభాత వార్త.**



.మండల పరిధిలోని గోప తండ గ్రామంలో కొంతక ాలంగా కోతుల బెడద తీవ్రంగా మారింది. ఇళ్లపై దాడులు చేయడం, పంటల ను ధ్వంసం చేయడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్య పరిష్కారానికి గ్రామ ఉపస ర్పంచ్ మాలోతు ఈశ్వరి రవి ముందుకు వచ్చి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు.వారి సహ ాకారంతో గ్రామస్తులు కొండ ముచ్చు ను తీసుకొచ్చారు. కొండవ ుచ్చును తీసుకొచ్చిన తరువాత కోతుల సంచారం గణనీయంగా తగ్గి, బెడద పూర్తిగా నివారణైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఉపసర్పంచ్ చొరవతో సమస్యకు పరిష్కారం లభించిందని వారు హర్షం వ్యక్తం చేశారు.కోతుల బెడద నివారణకు ఆర్థిక సాయం చేసిన ఉపసర్పంచ్ మాలోతు ఈశ్వరి రవిని గ్రామ సర్పంచ్ భూక్య బిక్కు, వార్డు సభ్యులు గుగు లోతు అమ్మి కిట్టు, బాసు, పెరుగు లలితా రమేష్, గుగులోతు అశ్విని రామోజీ, గుగులోతు రాములు,కోర్ర నరేష్, కోర్ర లకుపతి, గ్రామ యువకులు, పెద్దలు అభినందించారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 16 (ప్రభాత వార్త):**
జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని 33/11 కేవీ అర్వపల్లి సబ్‌స్టేషన్‌లో వేసవి కార్యాచరణ పనుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని మండల విద్యుత్ అధికారి వాసా శ్రీకాంత్ తెలిపారు. ఈ అంతరాయం అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, కాసర్లపాడు, పర్సాయపల్లి, బొల్లంపల్లి, సీతారామపురం, కొత్తగూడెం, తుంగతుర్తి గ్రామాలకు వర్తించనుంది. అలాగే 33/11 కేవీ అడివేముల సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు కూడా ఇదే సమయాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు.

## చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ గా మొగుదాల పావని , వైస్ చైర్మన్ గా గోశిక వినయ్ కుమార్

**చౌటుప్పల్ ఫిబ్రవరి 16 ప్రభాతవా**

చౌటుప్పల్ పురపాలక రెండో సాధారణ ఎన్నికల్లో భాగంగా సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11.30 గంటలకు కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన కౌన్సిలర్లతో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక వాహనంలో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక ఆర్డిఓ వెలమ శేఖర్ రెడ్డి ఎన్నికల సమయానికి హాజరైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 13వ వార్డు నుంచి గెలుపొందిన ఉడుగు జ్యోతి, కాసర్ల మంజుల, కొసనం రాకేష్ రెడ్డి, గోషిక వినయ్ కుమార్, చింతల ఉమామహేశ్వరి, దేప రమ్య , పాక చిరంజీవి పిల్లల మరి మధుసూదన్, బద్రి గాలయ, మొగుదాల పావని, పల్లె లావణ్య, మొహమ్మద్ అన్ను బాయ్ , సిపిఎం పార్టీ నుంచి 17 వార్డు అభ్యర్థిగా గెలుపొందిన బత్తుల జయమ్మ లతో ఆర్డీవో శేఖర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. కాంగ్రెస్ పార్టీ చెందిన బత్తుల వాణి తనకు చైర్మన్ అభ్యర్థిని ప్రకటించలేదని నిరసన వ్యక్తం చేస్తూ క్యాంప్ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయానికి వచ్చే క్రమంలో వాహనం నుంచి దిగి వెళ్లిపోయారు. బిజెపికి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారానికి గైరాజరయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సరిపడా కౌన్సిలర్లు ఉండడంతో ఎన్నికను



12:30 కు ఆర్డిఓ వైదవేశారు. 12:30 గంటల తర్వాత చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షుడు సిఫారసు మేరకు కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థిగా మోగుదాల పావని సిఫార్సు లేక రాగా రాకేష్ రెడ్డి ప్రతిపాదించాడు. కాసర్ల మంజుల బలపరిచింది. చైర్మన్ ఎన్నికకు ఒకే నామినేషన్ రావడంతో ముగుదాల పావని ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. గోషిక వినయ్ కుమార్అ భ్యర్థిత్వాన్ని బలపరుస్తూ లెటర్ పంపించాలని దీన్ని ఊడుగు జ్యోతి ప్రతిపాదించగా పిల్లల మరి మధుసూదన్ బలపరిచారు .దీంతో వైస్ చైర్మన్ ఎన్నికకు ఒకే నామినేషన్ రావడంతో వినయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ల తో ఆర్డిఓ శేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్లు అభినందిస్తూ సత్కరించారు అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ లో ఎన్నిక పూర్తి అయినట్లుగా ఆడియో ప్రకటించారు.

## జెండా మోసిన నేతకు దక్కిన గౌరవం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

భువనగిరి పట్టణ రాజకీయాల్లో మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందించిన సీనియర్ నాయకుడు తంగెళ్లపల్లి రవికుమార్ కుటుంబానికి మున్సిపల్ చైర్పర్సన్ పదవి దక్కడం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ కష్టకాలంలోనూ జెండాను విడవకుండా పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన రవికుమార్ సతీమణి తంగెళ్లపల్లి శ్రీవాణి చైర్పర్సన్గా ఎన్నిక కావడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ మద్దతు, పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయం, కౌన్సిలర్ల ఐక్యత ఈ విజయానికి కీలక కారణాలుగా నిలిచాయి. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికలో శ్రీవాణి మెజారిటీ మద్దతుతో విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని అధిరోహించారు. తంగెళ్లపల్లి రవికుమార్ కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందించిన నాయకుడిగా పేరు సంపాదించారు. అధికారంలో లేకపోయిన దశాబ్ద కాలంలోనూ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చేశారు.పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై నిరసనలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపడంలో కీలక పాత్ర పోషించారు. పార్టీకి విశ్వాసపాత్రుడిగా నిలిచిన ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఈసారి మున్సిపల్ చైర్పర్సన్ పదవిని ఆయన కుటుంబానికి కట్టబెట్టినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.రవికుమార్ రాజకీయ ప్రస్థానం యువజన కాంగ్రెస్ నుంచి ప్రారంభమై రాష్ట్రస్థాయి పదవుల వరకు విస్తరించింది.1985లో భువనగిరి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజకీయ అరంగేట్రం.నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా యువతను పార్టీ వైపు ఆకర్షించారు.జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పార్టీ విస్తరణకు కృషి చేశారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ప్లానింగ్ కమిషన్ సభ్యుడిగా పనిచేశారు.2004-2009 మధ్య పీసీసీ కార్యదర్శిగా రాష్ట్రస్థాయి రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు.ప్రస్తుతం పీసీసీ సభ్యుడిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

తంగెళ్లపల్లి శ్రీవాణి ఎన్నికతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం వద్ద మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.మొత్తానికి పార్టీ జెండాను కష్టకాలంలోనూ మోసిన నాయకుడి కుటుంబానికి మున్సిపల్ చైర్పర్సన్ పదవి దక్కడం భువనగిరి రాజకీయాల్లో విశేషంగా నిలిచింది. ఇది పార్టీ నిబద్ధతకు, కృషికి దక్కిన గౌరవంగా కాంగ్రెస్ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి.

## ఉద్రిక్తంగా మారిన చైర్మన్ ఎన్నిక

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16ప్రభాత వార్త**

చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన చైర్మన్ ఎన్నిక ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 మంది అభ్యర్థులు ఎమ్మెల్యే నాయకత్వంలో క్యాంపుకు వెళ్లారు తిరిగి ఎన్నిక సమయానికి ప్రత్యేక వాహనంలో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ అభ్యర్థిత్వాన్ని తనకు దక్కలేదని బత్తుల వాణి వస్తున్న వాహనం నుంచి ఒక్కసారిగా కిందికి దిగి మద్దతు దారులతో కలిసి బయటికి వెళ్లిపోయారు. దీంతో మున్సిపల్ కార్యాలయం ముందు ఒక్కసారిగా ఉద్రుత వాతావరణం నెలకొంది. మీతో మద్దతు దారులతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కార్యాలయావరణంలోకి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా బత్తుల వాణి మద్దతుదారులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిదాన



నినాదాలు చేశారు. తమ మోసం చేశాడని , నమ్మించి పదవి ఇవ్వలేక ఇవ్వలేదని, స్థానికేతలకు ఇచ్చారని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. పోలీసులు ఆందోళనకారులను చదరగొట్టి సర్ది మనిగేలా చేశారు.

## రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగానే బీసీలకు సముచిత స్థానం

**చౌటుప్పల్ ,ఫిబ్రవరి 16ప్రభాత వార్త**

బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలన్న రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా మునుగోడు నియోజకవర్గం లో తాను ఆచరణలో చూపిస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ చైర్మన్ , వైస్ చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం విధానానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్గా గౌడ సామాజికవర్గం చెందిన మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్గా చేనేత రంగానికి చెందిన గోశిక వినయ్ కుమార్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం పట్ల తనపై ఉన్న గౌరవాన్ని కాపాడుతూ కాంగ్రెస్ అధినాయకులకు గౌరవించడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయంగా తన ఎదుర్కోలేక విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని, వాటిని పట్టించుకోకుండా చౌటుప్పల్ మున్సిపల్ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పాటుపడుతున్నారు.



భువనగిరి ఎంపీ పరిధిలో భువనగిరి ఎంపీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఉండగా, మునుగోడు అసెంబ్లీ స్థానంలో తాను ఎమ్మెల్యేగా కొనసాగుతున్నామన్నారు. ఈ మున్సిపాలిటీలో ఇద్దరు బీసీలను ఎంపిక చేయడం తనకు రాహుల్ గాంధీ సూచనలు గుర్తుకువచ్చాయని తమ అమలు చేశామని ఈ విషయంపై సంతోషంగా ఉందన్నారు.




## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**మోతె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.**



.మండల వ్యాప్తంగా శివాలయాలలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.పాలాభిషేకం, రుద్రాభిషేకం, కార్యక్రమాలు నిర్వహించగా భారీగా భక్తులు పాల్గొన్నారు. కూడలి సంగమేశ్వర దేవాలయంలో సుమారుగా 3 వేల మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు . శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొని శివుని ఆశీస్సులు పొందారు. భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ రాత్రి అంతా జాగరణ చేశారు. మండల వ్యాప్తంగా వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో విజయవంతంగా సాగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మవత్ మల్సూర్ నాయక్, మాజీ సర్పంచ్ పొనుగోటి నరసింహారావు, ఆలయ పూజారులు వేదం పురుషోత్తమ రావు, వేదం హరి ప్రసాద్, గ్రామ పెద్దలు ప్రభాకర్ రావు, వార్డ్ మెంబర్స్ ,తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు ఉచిత శిక్షణా కార్యక్రమం

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 15ప్రభాత వార్త**

మహిళలకు, స్వయం కృషితో స్వయం ఉపాధి పొందెందుకుఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమంను భారత కమ్యూనిస్ట్ పార్టీ. సీపిఐ (ఎం )మండల శాఖ ఆధ్వర్యంలో, మండల కేంద్రం లోని, అమరవీరుల స్మారక భవనంలో, ఫిబ్రవరి 19 నుంచినిర్వహిస్తున్నట్లు, ఆసక్తి కలిగిన మహిళలు ఈ నంబర్ ను 9704466916 సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సీపీఎం నాయకులు పుల్లెం ల శ్రీకర్, దేవిరెడ్డి అశోక్ రెడ్డి తెలిపారు.

## చిన్న రావులపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన నాయకులు

**బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**



మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని గ్రామ సర్పంచ్ కొమిరి శ్రీకాంత్ యాదవ్ సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ పోలమోని భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు లకు ఘన సన్మానం



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ బీసీ నాయ కులు మున్సిపల్ చైర్ పర్సన్ గా దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ గా తన్నీరు మల్లికార్జున్ రావు లు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భం గా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు, ఉస్మాని యా మస్జిద్ కమిటీ మాజీ అధ్య క్షులు షేక్ మన్సూర్ అలీ ఆధ్వ ర్యంలో పలువురు ముస్లిం మైనార్టీలు పూలమాల లు శాలు వాలతో ఘనంగా సన్మానించి అభినందించారు అలాగే మున్సి పాలిటీ పరిధిలో 5 వ వార్డు కౌన్సిలర్ యరగాని సుష్మ మురళి తో పాటుసిపిఎం పార్టీ 6 వ వార్డ్ కౌన్సిలర్ శీలం నాగ మణి ,సిపిఐ పార్టీ 7 వ వార్డ్ కౌన్సిలర్ చెనగాని సైదులు తోపాటు బాధ్యతలు చేపట్టిన ఇతర వార్డ్ కౌన్సిలర్ల ను శాలు వాలతో పూలమాలలతో అభి నందించి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మజీద్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ బిక్కన్, షేక్ రజాక్ బాబా, షేక్ మంజూర్ అహ్మద్ షేక్ జానీ మియా ఎండి అజ్మతుల్లా కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా రామలింగేశ్వర స్వామి కళ్యాణం

నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 16





మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో శివ పాదాల వద్ద మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చెరువుగట్టు గుట్ట పైకి చేరకముందు స్వామివారి పాదాలు ఇక్కడ పడినట్టు ప్రతీతి. గుట్టపై గల స్వామికి ఎంత మహత్తు ఉందో శివ పాదాల వద్ద ఉన్న ఆలయంలో కొలువుదీరిన స్వామికి కూడా అంతే మహత్యము ఉందని భక్తులను నమ్మిక. స్వామివారి ఆలయంలో సోమవారం కళ్యాణ మహోత్సవాన్ని స్థానిక సర్పంచ్ ఇల్లెందుల లింగస్వామి, పాలకవర్గం సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి తరించారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామపంచాయతీ సిబ్బంది మహిళలకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చీరలను బహుకరించారు. కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసారు. కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య,ముఖ్య అతిధి గా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణ, గడుసు శశిధర్ రెడ్డి, రేగట్టె శ్రీనివాస్ రెడ్డి,వరాల రమేష్, స్థానిక నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారికంగా సేవాలాల్ జయంతిని నిర్వహించాలి

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:**

సంత్ సేవాలాల్ జయంతిని నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ లో అధికారికంగా నిర్వహించాలని గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నగేష్ రాథోడ్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడున్యాయవాది కృష్ణా నా యక్ లు కోరారు. హుజూర్ నగర్ పట్టణం లో టౌన్ హాల్ లో సోమవారం గిరిజన బంజారా, లంబాడి వివిధ కుల సంఘాల రాజకీయ నాయకుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి అనంతరం ఆర్డీవో వి శ్రీనివాసులకు వినతిపత్రం అందించి వారు మాట్లాడుతూ గిరిజన హక్కుల పోరాట సమితి శివరాత్రి పర్వదిన సందర్భంగా వివిధ కుల సంఘాల నాయ కులకు దీటుగా బంజారా ప్రభను ఏర్పాటు చేయడం గర్వకార ణమే కానీ సేవాలాల్ మహారాజ్ ప్రతిమను స్టేజి మీద అమ్మా యిలతో అసభ్యకరమైన, అశ్లీల నృత్యాలు చేయించడం సరైన విధానం కాదని అన్నారు. గిరిజనులు, బంజారా లంబాడి లు ఆరాధ్య దైవం గా భావించే సేవాలాల్ మహారాజ్ ప్రతిమ ముందు ఇలా చేయడం సరైన విధానం కాదని దీనిని ముక్త కంఠం తో గిరిజన నాయ కులం అందరం ఖండిస్తున్నామ ని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధికారికంగా నిర్వ హించబోయే సేవాలాల్ జయంతిని ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారో ప్రభుత్వం, సంబంధి త అధికారులు ప్రకటించాలని కోరారు. సేవా లాల్



జయంతి తేదీ తో పాటు కార్యక్ర మం కన్వీనర్ లను వెంటనే ప్రకటించాలని కోరారు. త్వరలో ఎస్సీ ఎస్టీ ఇతర వెనుక బడిన వర్గాల కుల సంఘాల ఉమ్మడి జేఏసీ ఏర్పాటు చేసి సమస్యల సాధనకు అన్ని వర్గాల అభి వృద్ధికి ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పిటిసి బానో త్ జగన్ నాయక్, గుగులోతు కృష్ణా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బానోత్ వెంకట్రాం నాయక్, బానోత్ వెంకటేశ్వర్లు నాయక్, భూక్యా నాగు నాయక్, భూక్యా చంద్రమోళి నాయక్, సపావత్ సుమన్ నాయక్, మాళవత్ నాగు నాయక్, లక్ష్మణ్ నాయక్, రవీందర్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం

**మేళ్ళచెర్వు, ఫిబ్రవరి 16 ,ప్రభాతవార్త:**





స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి కళ్యాణమహోత్సవ కార్యక్రమాలు ఆదివారం మహాశివరాత్రి రాత్రి 10 గంటల నుంచి సోమవారం ఉదయం 4 గంటల వరకు కన్నుల పండుగగా సాగాయి. ఎదుర్కోళ్ళ ఉత్సవం శివపార్వతులను పట్టువస్త్రములతో అనేక రకాల పూల మాలలతో అలంకరణ, మహాగణపతి ఆరాధన, జిలకరబెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, మంగళ హారతులు, వేదమంత్రోచ్చరణతో, విశేషకళ్యాణ పూజలు, మేళతాళములతో, భజనకోలాటములతో, గుడిసేవలు, దైవనామ స్మరణ భజనాకార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అర్ధరాత్రి 12గంటల వేళ శ్రీస్వయంభూశివలింగమునకు లింగోద్భవ అభిషేకములు శాస్త్రో క్తంగా, వివిధ వేధపటనములతో, వేదమంత్రోచ్చరణతో, మేళతాళ ములతో ఘనంగా జరిగాయి. ఎద్బుల పందెములు, ఎద్దుల బలప్రదర్శనలు, గ్రామాలనుంచి ఆలయప్రాంగణమునకు ఒకే వద్దకు వరుసగా చేరిన లైటింగ్ ప్రభలు, వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలను భారీనీటిపారుదల, పౌరసరఫరాలశాఖల మంత్రి నలమాద ఉత్తమకుమర్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీరారెడ్డి ప్రారంభించారు. లైటింగ్ ప్రభలవద్ద అనేక రకాల నృత్యాలను, సాంస్క ృతిక కార్యక్రమాలను సుమారు 2లక్షల మంది భక్తులు తిలకించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ, త్రాగునీటి సరఫరా, మజ్జిగ సరఫరా, ఉచిత ఆరోగ్య వైద్యశిభిరములు, వివిధ సేవాకార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ భాస్కర్, సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ వెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగిళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్ శర్మ, సాయిమహేశ్ శర్మ, సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహన క్రిష్ణమాచార్యులు, ధర్మకర్తలు వరగాని నాగరాజు, బీసం రామ సైదులు, కందుల రాజారావు, ముడెం శ్రీనివాసరెడ్డి, బారెడ్డి వెంకటరెడ్డి, ముడిం అంజిరెడ్డి, బుస్సా రామారావు, వేముల వెంకట నారాయణ, సంగిపు రామక్రిష్ణ, బేతా రవీందర్రెడ్డి, చిన్నపంగు దేవమణి, మక్కా యలమంద, బాణోతు లక్ష్మా, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డి తోపాటు జాతర కమిటీల సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామవద్దలు, వివిధ సేవాసంఘాల సభ్యులు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఛాంపియన్ షిప్ పోటీలో పెరల్స్ ఇన్ఫినిటీ విద్యార్థులకు మెడల్స్

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త :** పెరల్స్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఫిఫ్త్ ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ లో కరాటే, తైక్వాన్డో విభాగాల్లో మంచి ప్రతిభ చాటీ గోల్డ్, సిల్వ ర్, బ్రౌన్ మెడల్స్ సాధించారు. సోమవారం విద్యార్థులు మెడల్స్ సాధించిన సందర్భంగా పాఠ శాల ఆధ్వర్యం లో విద్యార్థుల ను అభినందించి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎస్ఓ డీసీ ప్రకాష్ మాట్లాడుతూ యుద్ధకళ లు విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం తో పాటు క్రమశిక్షణ, శారీరక ధా రుఢ్యాన్ని పెంచుతాయన్నారు. విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ తో మెడల్స్ సాధించడం అభినంద నీయమన్నారు. ప్రిన్సిపల్ ఎంపీ మురుగన్ మాట్లాడుతూ విద్యా ర్థులను చదువుతో పాటు క్రీడ ల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నా మన్నారు ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు



## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోశ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వ హించారు. స్వామివారి కళ్యాణాన్ని తిల కించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి



భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

## స్వామివారికి స్వర్ణ గిరి నుండి పట్టు వస్త్రాలు

**బీబీనగర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:'**

'కన్నయ్యను కుమారుడిగా.. రుక్మిణి, సత్యభామలను పెళ్లి కుమార్తెలను చేశారు. సాయంత్రం మండపం వద్ద వేదమంత్రాలతో కళ్యాణ క్రతువుని నిర్వహించారు".యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఉదయం వేద





పండితుల బృందం వేణుగోపాల స్వామిని పెళ్లి కుమారుడిగా.. రుక్మిణి, సత్యభామలను పెళ్లి కుమార్తెలను చేశారు. అనంతరం ఎదుర్కోళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి తిరు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా అర్చకులు శ్రీమన్నారాయణ చార్యుల బృందం వేదమంత్రాలతో కళ్యాణ క్రతువుని జరిపించారు. రాత్రి శ్రీ వేణుగోపాల స్వామి వారి గరుడ వాహన సేవలు భక్తుల భజనల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కందాడి విజయ మహిపాల్ రెడ్డి ఏర్పాట్లు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్, ఈవో రుద్ర వెంకటేశం, ఉప సర్పంచ్ చెవుల భవాని కరుణాకర్ రెడ్డి, సిహెచ్. నర్సి రెడ్డి, మాజీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, ఆకుల ప్రభాకర్, ఆకుల శ్రీనివాస్, సిహెచ్. బాల్ రెడ్డి, వార్డు సభ్యులు గాండ్ల అనూష రమేష్, మునిగళ్ళ నాగమణి జంగయ్య, మునిగళ్ళ పుష్ప కృష్ణ, వెంగళ పద్మావతి రాజశేఖర్ రెడ్డి, దండెం పుణ్యవతి జహంగీర్, కందాడి రమణమ్మ బాల్ రెడ్డి, బాధిని ఆంజనేయులు గౌడ్, చెవుల సురేందర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ రెడ్డి, పచ్చిమట్ల బాలరాజ్ గౌడ్, టీజీ రవీందర్ సింగ్, మునిగళ్ళ సంజీవ, కే వెంకట్రాంరెడ్డి, స్వామి రెడ్డి, భూపాల్ రెడ్డి, మూలస్వామి దండెం వెంకటేష్, భాస్కర్ రెడ్డి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణ గిరి తరపున వేణుగోపాల స్వామికి పట్టు వస్త్రాలు**

..శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవానికి భువనగిరి స్వర్ణ గిరి మానేపల్లి వారిచే ఏర్పాటుచేసిన పట్టు వస్త్రాలు ఆలయానికి చెందిన అధికారులు, అర్చక బృందం ఆనవాయితీగా ఈ వార్షికోత్సవాలకు కూడా తీసుకువచ్చి ఆలయ పూజారులకు అందజేశారు. వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని గూడూరు గ్రామంలో గల ఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి నవగ్రహ దేవాలయంలో జరిగిన బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం స్వామివారి విమాన రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గడ్డం కౌసల్య బాల్ రెడ్డి, సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# కమనీయంగా శివపార్వతుల కల్యాణం

..పెద్ద ఎత్తున హాజరైన భక్తులు.
.భక్తులను వీనుల విందు చేసిన ఆర్యన్ మ్యూజిక్ షో....

**కట్టంగూర్, ఫిబ్రవరి 16,** ప్రభాతవార్త:'



మండలకేంద్రంలో వేంచేసియున్న శ్రీఉమానాగలింగేశ్వరస్వామి ఆలయం ప్రజల, శివభక్తుల, శివనామ స్మరణంతో ఆలయం మారుమ్రోగింది. ఆదివారం మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీ ఉమా నాగలింగేశ్వరస్వామి ఆలయలో మహాశివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్స వంలో భాగంగా గత రెండు రోజుల నుంచి సన్నాయి. మేళం చప్పుల్లతో ప్రజలు, భక్తులు, కోలాట బృందాలతో, భక్త భజన మండలి, ఆలయ కమిటీ సభ్యులతో విగ్రహాలను మోస్తూ స్వామివారి జోడు సేవ. ఎదుర్కోలు కార్యక్రమాన్ని భక్తులు, నిర్వహుకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఐదు గంటల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు మధ్యాహ్నం వరకు గర్భగుడిలో స్వామివారికి అభిషేకం. పూజల్లో పాల్గొని విఘ్నేశ్వరుడు. నాగదేవతల దర్శనంతోపాటు శివలింగానికి పంచామృతాలతో అభిషేకించి, విభూది పూసి, పూలు, పండ్లు సమర్పించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అవరణలోని నవగ్రహాల విగ్రహాలను దర్శించు కున్నారు. రాత్రి కళ్యాణ మండపంలో పురోహితులు వేదమంత్రాలు మధ్య శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్సవంలో మాజీ ఎంపీపీలు జెల్లా ముత్తిలింగయ్య, రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మాజీ సర్పంచి జెల్లా అంజమ్మ లింగయ్య, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, వార్డు సభ్యులు ఏనుగు సైదులు గౌడ్, వార్డు సభ్యులు ఐతగోని సైదులుగౌడ్, కానుగు శ్రీను, అయితగోని సైదమ్మ, ఏకుల సుజాత సైదులు, ముశం లావణ్య ఉమేష్, మైనం ఉమా అంబేద్కర్, బొమ్మగాని మహేష్ గౌడ్, యర్కల శశిధర్ గౌడ్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు రుద్రపట్ల యుగంధర్ శర్మ, రామడుగు శ్రీనివాస్ శర్మ, పెండ్యాల శివప్రసాద్ శర్మ, ఆలయ ధర్మకర్తలు రేణికుంట్ల ఉపేందర్ శ్రీదేవి దంపతులు,కుటింబికులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ యర్కల శ్రీనివాస్ గౌడ్, చెరుకు నాగరాజు, మేకల రమేష్, యర్కల మురళి, యర్కల గణేష్, స్థానికులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి పద్మావతి, నల్ల పాండరి, చెనగోని శ్రీనివాసులు, సుంకరబోయిన గంగాధర్, రాపోలు వెంకటేశ్వర్లు, రాపోలు విజయ్, చింతల కోటిరెడ్డి, మేడి విజయ్, పెద్ది సతీష్ గౌడ్, పగిళ్ళ యాదయ్య, గుండు రాములు, బత్తిని నాగరాజు గౌడ్, అయితగోని మల్లికార్జున్ గౌడ్, కానుగు విజయ వెంకన్న గౌడ్, యర్కల శ్రీను కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన ఆర్యన్ పిల్లలమర్రి ఉపేందర్ స్వామి ఆలపించిన పాటలు ఆధ్యాంతం భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి.

# పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే సామెల్

**మోత్కూర్ రూరల్ ఫిబ్రవరి 16ప్రభాతవార్త**

మోత్కూర్ మున్సిపాలిటీ నీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడమే కాక తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తన అనుచరులైన గడ్డం స్వప్న ను మున్సిపల్ చైర్మన్ చేయడంతో తన పంతం నెగ్గించుకున్నట్లు అయింది. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధానఅనుచరుడైనా పైళ్ల సోమిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నను చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన అనుచరుడైన బీసు శ్రీకాంత్ కు 9వ వార్డు కౌన్సిల్ టికెట్ ఇప్పించడం లో కీలకపాత్ర వహించారు. టికెట్ల పంపకాలలో ఎవరి పంతాలు వారు ప్రయత్నించినప్పటికీ పదవుల పంపకంలో కలిసిపోయినట్టయింది. బీఫారాలు ఇవ్వకంటే ముందు పార్టీ జాప్యంతో చివరి రోజు వరకు బిఫారలు ఇవ్వకుండా తీవ్రంగా పోటీపడ్డారు. దీనితో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభాగాలు తీవ్ర స్థాయికి చేరుతాయి అనుకున్న సమయంలో ఎమ్మెల్యే మందుల సామెల్ , ఎంపీ చామల కిరాణకుమారెడ్డి వర్గం, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గం, మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి చైర్మన్ అభ్యర్థిని చేయడంలో ఎమ్మెల్యే, వైస్ చైర్మన్ చేయడంలో పైల సోమిరెడ్డి, తన అనుచరులకు టికెట్ ఇప్పించుకోవడంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కలిసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించుకోవడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే స్థానిక జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా సమన్వయంగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామిహుండీ ఆదాయం 14 లక్షలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 16**

శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు తేది 15.02.2026, ఆదివారం రోజున మహాశివరాత్రి సంధర్బంగా శ్రీ స్వామివారికి సామూహిక రుద్రాభిషేకములు మరియు లింగోద్భవ సమయంలో ప్రత్యేక అభిషేకములు నిర్వహించడం జరిగింది. మహా శివరాత్రి సందర్భంగా తేది: 15.02.2026 రోజున ప్రసాద విక్రయముల ద్వారా రూ॥ 6,15,160/, ప్రత్యేక దర్శణము ద్వారా రూ++ 2,77,200/, మూడుగుండ్ల టికెట్ల విక్రయముల ద్వారా రూ॥ 3,16,510/ మరియు ఇతర ఆర్జిత సేవల ద్వారా రూ॥ 1,29,902/లు అన్ని విభాగాల నుండి మొత్తం రూ॥ 13,38,772/ ఆదాయము వచ్చియున్నదని ఇట్టి ఆదాయమును గత సంవత్సరము మహాశివరాత్రి రోజున ఆదాయము రూ॥ 9,40,904 తో పోల్చిచూడగా ప్రస్తుత సంవత్సరము ఆదాయము రూ॥ 3,97,868/ అధికంగా ఉన్నదని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ సల్వాది మోహన్ బాబు గారు ఒక ప్రకటణలో తెలిపియున్నారు.

# ప్రశ్నించకపోతే బీసీలకు అన్యాయం జరగడం ఖాయం

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**



ప్రశ్నించకపోతే సమాజంలో 60 శాతం ఉన్న బీసీ సమాజానికి అన్యాయం జరగడం ఖాయమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంఛార్జీ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సోమవారం టిఆర్పీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో వచ్చిన ప్రజాతీర్పును గౌరవిస్తామని మేమెంతో మాకంత వాటా కోసం టి ఆర్పీ పోరాడుతుందని తెలిపారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీ లు కుమ్మక్కై ఓటర్లను ప్రలోభాలకు గురిచేశాయని ఆరోపించారు. సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీలకు కల్పించకపోవడం అన్యాయం అన్నారు. పార్టీ ఆవిర్భవించిన మూడు నెలల కాలంలోనే ప్రజాదరణ పెరిగిందని,రానున్న ఎన్నికల్లో టిఆర్పీ కి ప్రజల మద్దతు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య,టిఆర్పీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ్, ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షులు బొల్లె సైదులు, ఏశబోయిన మల్లేష్ యాదవ్, బోడపట్ల మధు, తదితరులు పాల్గొన్నారు

# అదుపుతప్పి కారు బోల్తా : ఇద్దరు మృతి

**ఆలేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:**

ఆలేరు మండలంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. గ్రామ శివారులో క్వాలిస్ కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని బోల్తా పడటంతో ఈ విషాదం చోటుచేసుకుంది. ఫిర్యాదుదారు వంగాల మణిచంద్ర ప్రసాద్ తండ్రి లక్ష్మీనారాయణ (నివాసం: పలికరణై, చెన్నై) తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 16న ఉదయం తన తల్లి రాములమ్మ అంత్యక్రియలు తూర్పు గూడెం గ్రామంలో నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు చెన్నై నుండి వరంగల్‌కు రైలులో వచ్చారు. అక్కడి నుండి ఆలేరుకు రావడానికి క్వాలిస్ వాహనం నం. గిళీ12నిని4967 లో ప్రయాణమయ్యారు. వాహనంలో మల్లిక, రాస్కుచ్చుల లక్ష్మమ్మ, వంగాల సత్యనారాయణ, గంగరాజు లలిత, లెల్లెల ప్రియదర్శిని, బాకీ బాలాజీ, తుంగనూరి యశోద, దీటి సాయి తరుణ్ మరియు డ్రైవర్ వంగాల వంశీ ఉన్నారు. వరంగల్ వైపు నుండి ఆలేరుకు వస్తుండగా జేఎస్ఆర్ సన్ సిటీ దాటిన తరువాత కారు అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్లలోకి దూసుకెళ్లి ఒక చెట్టును ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో: మల్లిక (భర్త: శక్తివేలు, వయస్సు 55, నివాసం: చెన్నై) అక్కడికక్కడే మృతి చెందారు. రాస్కుచ్చుల లక్ష్మమ్మ (భర్త:



లేటు అంజయ్య, వయస్సు 88, నివాసం: గుండాల గ్రామం) గాయాలతో జనగాం ఆసుపత్రి నుండి ఉప్పల్ టిఎక్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. మిగిలిన వారికి గాయాలు కావడంతో సమీప ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంగరంగ వైభవం గా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

**మునగాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



మునగాల మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో 48వ వార్షికోత్స సందర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్స వాన్ని ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందమ్మ సమేతంగా జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి ఎదుర్కోళ్ల ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన కళ్యాణం లో గ్రామానికి చెందిన సాయి గాయత్రి కరస్పాండెంట్ అరవపల్లి శంకర్ దంపతులు పీటలపై కూర్చోగా పురోహితులు బాణాల లక్షణాచారి కళ్యాణాన్ని వేద మంత్రోచ్చారణ నడుమ నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండుగ గా తిలకరించారు, సోమవారం దేవాలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో దేవాలయ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా వద్ద ప్రదర్శనకు హాజరైన రాజపేట నాయకులు.

**రాజపేట ఫిబ్రవరి 16 ప్రభాతవా**

యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక పురస్కరించుకొని బీబీనగర్ టోల్ ప్లాజా నుండి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం నిర్వ హించిన ర్యాలీ ప్రదర్శన లో రాజపేట కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల కాంగ్రెస అధ్యక్షు లు నమిల మహేందర్ గౌడ్ .కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర అధ్యక్షులు మెండు భాస్కర్ రెడ్డి, కొండ్రెడ్డి చెరువు సర్పంచ్ నరేష్ రావుల హరిబాబు తదితరులు ఉన్నారు.

# నమిలలో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**రాజాపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

రాజాపేట మండలం నెమిల గ్రామంలో మహిళ సంఘం భవన నిర్మాణం కు సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో నెమిల గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ పులి రాజు, ఉపసర్పంచ్ మార్క శివ, కాంగ్రెస్ కార్యకర్తలు ధర్మ హరినాద్ రెడ్డి జెట్ట సిద్దులు, చామకూర శేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలు ,మహిళలు మహిళా సంఘాల అధ్యక్షురాలు మేక లత



భువనగిరి శోభా ,యువకులు పాల్గొన్నారు. ఈ భవనాన్ని వినాయక బిల్డర్స్ రాపోలు భాస్కర్ రెడ్డి , పాల్వాయి భరత్ రెడ్డి లు కాంట్రాక్టు వర్క్ చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారునికి సిమెంటు అందజేత

**తుర్కపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గుజ్జవానికుంట తండా లో గుగులోతు ప్రమీల రాజేందర్ నాయక్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారునికి గ్రామ సర్పంచ్ గుగులోతు ధూప్ సింగ్ నాయక్ 10 బస్తాల సిమెంటును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని



లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల నిర్మాణం ఆగిపోకూడదని ఉద్దేశంతో తన వంతు సహాయం అందజేసినట్టు తెలిపారు

# న్యాయవాదులకు రక్షణ చట్టం కావాలి..



**. కోదాడ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

న్యాయవాదులకు రక్షణ చట్టం వెంటనే తేవాలని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులు నానాటికి పెరుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రభుత్వం రక్షణ చట్టం వెంటనే తేవాలన్నారు. అత్తాపూర్ లో ఆఫీసులో ఉన్న అడ్వకేట్ మహమ్మద్ ఖాదీర్ ను కొందరు దుండగులు హత్య చేయడాన్ని ఖండిస్తూ కోదాడ కోర్టులో సోమవారం నాడు న్యాయవాదులు తమ విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ మొన్న స్వప్న, నేడు ఖాదీర్ దాడుల్లో మరణించారన్నారు. నిత్యం ఎక్కడో ఒక దగ్గర దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఖాదీర్ హత్య కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోర్టు ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుబండి కృష్ణమూర్తి, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కోడూరు వెంకటేశ్వరరావు, రమేష్ బాబు, హుస్సేన్, చలం, కె. మురళి, ధనలక్ష్మి, తమ్మినేని హనుమంతరావు, వి. రంగారావు, రంజాన్ పాషా, పాలేటి నాగేశ్వరరావు, రామిరెడ్డి, గట్ల నర్సింహారావు, రహీం, దావీదు, దొడ్డ శ్రీధర్, బండి వీరభద్రరావు, పాషా, పెద్దబ్బాయ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన అధికార కాంగ్రెస్: బిజెపి కౌన్సిలర్ కౌన్సిలర్లు

**రాజాపేట (యాదగిరిగుట్ట) ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని డబ్బు, మద్యం పంచుతూ అధికార కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు పాల్పడి అభ్యర్థులను భయపెట్టి గెలిచినందుకు బిజెపి చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నుండి వాకౌట్ చేసిందని బిజెపి కౌన్సిలర్లు బోడ రాధ, కర్రె మాధవి లు ఆరోపించారు . సోమవారం నూతన భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు వాకౌట్ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్టలో ఎన్నికల్లో ఇతర పార్టీల నుండి పోటీ చేసిన అభ్యర్థులను బెదిరింపు ధరణితో భయపెట్టారని పదవవాడు టిఆర్ఎస్ అభ్యర్థికి విచ్చల విడిగా డబ్బు పంచి నామినేషన్ ఉపసంహ రించు కునే విధంగా చేశారని ఆరోపించారు. ఈ విషయంపై కలత చెందిన తాముఎన్నిక నుంచి వాకౌట్ చేశామని తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా జరగాల్సిన ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అపహాస్యం



చేసిందని అందుకే వాకౌట్ చేశామని అన్నారు. అనైతికంగా గెలిచిన కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ కావడం అ ప్రజాస్వామిక మన్నారు. ప్రజాస్వా మ్యం లో ఓటు హక్కు వినియోగించుకోవ దం ప్రజల హక్కని అట్టి హక్కు ని కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కై పదవ వార్డును ఏకగ్రీవం చేయడం జరిగిందన్నారు . ఇది కచ్చితంగా ప్రజాస్వామ్య ఖునీ అని ఆరో వార్డు కౌన్సిలర్ కర్రె మాధవి , 10వ వార్డు కౌన్సిలర్ బోడ రాధ ఆరోపించారు . ప్రజలు తమ పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కేవలం వార్డుల వరకే పరిమితం కాకుండా యాదగిరిగుట్ట ప్రజలందరికీ అండగా ఉంటామని తెలిపారు.

అనంతరం యాదగిరిగుట్ట మున్సిపాలి టీలో భారతీయ జనతా పార్టీ తరఫున ఎన్నికైన ఒకటో వార్డు కౌన్సిలర్ బోడరాధ, ఆరో వార్డు కౌన్సిలర్ కర్రే మాధవి లను పట్టణ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు ఘనంగా సన్మానించిన అనంతరం ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు . ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య స్టేట్ కౌన్సిల్ నంబర్ రచ్చ శ్రీనివాస్ మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు శ్యామ్ , ప్రధాన కార్యదర్శులు జెల్ల భాను చందర్, మందోజు నరేష్, సీనియర్ తాళ్ల భాస్కర్ రెడ్డి, లెంకల పల్లి శ్రీనివాస్, రంగ సత్యం , రంగ రేఖ, వీరేష్, కార్యదర్శులు. దొమ్మట ప్రభాకర్, సురేష్, ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ, మండల ప్రధాన కార్యదర్శి జి ప్రసాద్, బండి మహేష్, మీరా శంకర్, కుమార్, సాయి, వినోద్ ,బుచ్చి బాబు, దేవేందర్, వంశీ , శ్రీష్యలం ,నాగరాజు, కర్రె శ్యామ్, శంకర్ చారి, శ్రీకాంత్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

# నూతన చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఆలేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**



ఆలేరు మున్సిపల్ నూతన చైర్మన్‌గా బీజన బాలమణి భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆమెను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తానని, పట్టణ అభివృద్ధికి అందరి సహకారం తీసుకుంటూ సమన్వయంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి అనిల్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, తాళ్లపల్లి మహేష్, విజయ్, దూడల రాజశేఖర్, కామెడీ షరీఫ్, బీజన సాయి తేజ, వస్పురి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యను తనతో పంపించాలంటే భర్త ధర్నా

**కోరుట్ల, ప్రభాతవార్త :**

5 సంవత్సరాల నుంచి దూరంగా ఉన్న తన భార్యను కాపురానికి పంపించాలని కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన గంధం శ్రీకాంత్ వేములవాడ రోడ్డులో పెట్రోల్ డబ్బాతో ఆందోళన వ్యక్తం చేశారు. విలేకరులతో మాట్లాడుతూ జోగినిపల్లి గ్రామానికి చెందిన కర్రె రాజేశ్వర్తో గత ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందన్నారు. తన భార్య అయిదు నెలల గర్భవతిగా ఉన్నప్పుడు తన పుట్టింటికి వెళ్లిందని తనకు కుమారుడు పుట్టి నాలుగు సంవత్సరాలయిన కాపురానికి రావడం లేదన్నారు. కాపురానికి రావాలని కోరితే కుటుంబ సభ్యులతో దాడి చేస్తున్నారని వారితో తనకు ప్రాణహాని ఉందన్నారు. తన భార్యను కాపురానికి పంపించాలని పోలీసు అధికారులకు విన్నవించుకున్న న్యాయం జరగడం లేదని, తనకు న్యాయం జరగకుంటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడుతానని నిరసన వ్యక్తం చేశారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోత్బలంతోనే తన భార్య కాపురానికి రావడం లేదని తన భార్యను తన కాపురానికి పంపించాలని కోరారు.

## తిరుమలగిరి మున్సిపల్ పీఠం దక్కించుకున్న బీఆర్ఎస్ పార్టీ.

**తిరుమలగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్‌గా సంకేపల్లి రఘునందన్ రెడ్డి వైస్ చైర్మన్‌గా ఏమోజు గోవిందమ్మ రవీందర్ మరియు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం చేసి అనంతరం మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలసిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి , వైస్ చైర్మన్ వై.గోవిందమ్మ రవీందర్ మరియు కౌన్సిలర్ల ను శాలువాతో సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చలో సెక్రటేరియట్ పోస్టల్ బహుకరణ

**ఫిబ్రవరి 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు



చేయనందున పలుమార్లు రిప్రజెంటేషన్ చేసినా కూడా స్పందన లేనందున రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో తేదీ 24 ఫిబ్రవరి 2026న చలో సెక్రటేరియట్ కార్యక్ర్నమ తీసుకున్నామని జెసి చైర్మన్ ఈదురు వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా చలో సెక్రటేరియట్ పోస్టర్ ను వరంగల్ రీజియన్ హెడ్ క్వార్టర్ లోని మూడు డిపోల గేట్ల ముందు ఆర్టీసీ కార్మికుల సమక్షంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న నాయకత్వంలో వరంగల్ రీజియన్ జెఏసి నాయకులు , ఎం శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి, జి ఎస్ పానీ, యు ఆర్ కృష్ణ, బట్టు స్వామి, ఎస్ ఆర్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ , వరంగల్ 1, వరంగల్ 2, డిపోల ముందు ఫిబ్రవరి 24 చలో సెక్రటేరియట్ పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న పాల్గొని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈనెల 24 ఫిబ్రవరి 2026న ఇందిరా పార్క్ నుండి సెక్రటేరియట్ వరకు చలో సెక్రటేరియట్ కార్యక్రమం తీసుకున్నామని.... ఈ కార్యక్రమంలో అన్ని డిపోల నుండి యూనియన్లకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం మూడు డిపోల ముందు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బి.యన్ చారి, టి,శ్రీనివాస్, ఆర్ శ్రీధర్, రాజేశ్వర్, బి ఎల్లయ్య, మండరాజు, రమేష్, పసునూరి రవీందర్, ముత్యాల రవీందర్, కమరున్నిసా బేగం, అర్చన, ఎం . నరసయ్య, శ్యామ్, శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## గత అనుభవాలతోనే నేడు చైర్మన్.

**తిరుమలగిరి ఫిబ్రవరి 16 ప్రభావత వార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ గా సంకెపల్లి రఘునందన్ రెడ్డి ఈయన గతంలో తిరుమలగిరి గ్రామపంచాయతీ ఉన్న క్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చేశారు గతంలో ఎంపీటీసీగా గెలుపొంది మండల వైస్ ఎంపీపీగా పనిచేసిన అనుభవం ఉన్నది దాంతోపాటు గత ఎన్నికలలో తిరుమలగిరి మున్సిపాలిటీ ఏర్పడిన మొదటిసారి మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొంది వైస్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు ఈసారి జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మొదటి నుండి సంకేపల్లి రఘునందన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన అప్పటినుండి ప్రజల్లో చొచ్చుక వెళ్లి తనదంటూ ప్రత్యేక శైలితో రాజకీయాన్ని ఒక తాటిపై నడిపించుకుంటూ పదిమంది కౌన్సిలర్లను గెలిపించుకొని 15 మందిలో పదిమంది గెలిపించి ఎదురులేని శక్తిగా నిలిచి మున్సిపల్ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్నది సోమవారం నాడు ప్రమాణస్వీకారంతోపాటు పదవి బాధ్యతలు చేపట్టారు.

## థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ కు ఓవరాల్ చాంపియన్

**ప్రభాతవార్త సుబేదారి:**



లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ నాలుగవ రీజన్ రామప్ప రీజన్ మీట్ లో థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ ఓరల్ ఛాంపియన్ సాధించింది. రీజన్ చైర్పర్సన్ ఊరుగొండ రాజేందర్ అధ్యక్షతన మయూరి గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగిన రీజన్ మీట్ లో లయనిస్టిక్ ఇయర్ 202526 లో చేసిన సేవ కార్యక్రమాల వివరాలతో నిర్వహించె బ్యానర్ ప్రజెంటేషన్ లో థౌ జెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ కు బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు దక్కించుకోవడం జరిగింది. దీంతోపాటు బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రెటరీ, బెస్ట్ హెల్త్ క్యాంప్స్, బెస్ట్ అంగర్ రిలీఫ్, బెస్ట్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్, బెస్ట్ నీడ్ బేస్డ్ ఆక్టివిటీస్, బెస్ట్ ఇన్ ప్రోగ్రామ్స్, బెస్ట్ ఇన్ డయాబెటిక్ క్యాంప్స్,బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్, అవార్డులను జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య, మొదటి ఉపగవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి, రెండవ ఉపగవర్నర్ హరికిషన్ రెడ్డి, రీజన్ చైర్ పర్సన్ ఉరుగొండ రాజేందర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు, సెక్రటరీ వైద్యం రాజగోపాల్ లు మాట్లాడుతూ రీజన్ స్థాయిలో సేవా కార్యక్రమాలలో బెస్ట్ క్లబ్ గా వివిధ విభాగాలలో బహుమతులు రావడానికి క్లబ్ సభ్యులు అందించిన సహాయ సహకారాలే అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు వేణుమాధవ్, నరేందర్, అంజిరెడ్డి, మురళి, వామనరావు, రమేష్, చంద్రశేఖర్, శ్రవణ్ కుమార్, కరుణాకర్ రెడ్డి, సత్యనారాయణ, సురేష్ తదిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**తిరుమలగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త.**



కొట్యా నాయక్ తండా గ్రామం పంచాయతి నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు కాంగ్రెస్ పార్టీ నుండి పార్టీ నుండి మాజీ వార్డు మెంబర్ దారావత్ రవినాయక్ దారావత్ రఘు నాయక్ దారావత్ బంగ్య దారావత్ మోహన్ దారా వత్ శ్రీకాంత్ వీరితో పాటు 50 మంది పార్టీ చేరారు ప్రస్తుత 7వ వార్డు మెంబెర్ దారావత్ సంతోష్ వారి తో పాటు దారావత్ కిషన్ పార్టీ లో చేరారు ఈ కార్యక్రమం మాజీ ఉప సర్పంచ్ దారావత్ బీముడు నాయక్ మాజీ వార్డు మెంబర్ గోపి నాయక్ మరియు దారావత్ రమేష్ దారావత్ రవినాయక్ దారావత్ రామోజీ నాయక్ మాకుందర్ కిష్టు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 16(ప్రభాతవార్త)**



మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడిగే శ్రీనివాస్, వార్డు సభ్యులు ,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి గ్రంధాలయానికి పుస్తకాల బహుకరణ

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)**

సామాజిక మాధ్యమాల ద్వారా స్పందించిన సాహితీవేత్త భీమదేవరపల్లి గ్రంథాలయానికి సిద్దిపేటకు చెందిన గరిపెల్లి అశోక్ పుస్తకాలను బహుకరణ చేశారు. పుస్తకాన్ని దానం చేయండి భవిష్యత్తును నిర్మించండి అనే నినాదంతో ముందుకెళ్తున్నాడని తన మిత్రుడు అనంతులు సత్యనారాయణ ద్వారా గ్రంథాలయానికి తెలుగు సాహిత్యం, కథలు, నవలలకు సంబంధించిన పుస్తకాలను వితరణ చేయడం జరిగిందని భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకల సదానందం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర చిట్ ఫండ్ డైరెక్టర్ పేరాల శ్రీవిద్య అరెస్ట్ జైలుకు తరలింపు

**ప్రభాతవార్త సుబేదారి:**

అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను సుబేదార్ పోలీసులు బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు.అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను హనుకొండ జిల్లా సుబేదారి పోలీసులు నిన్న రాత్రి బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు.జడ్జి ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.అక్షర చిట్ ఫండ్ సంస్థలో చిట్టీలు వేసిన వందలాది మంది భాదితులకు చిట్టి గడువు ముగిసిన కూడా యాజమాన్యం డబ్బులు ఇవ్వకుండా మోసం చేయడంతో చాలా మంది బాధితులు సుబేదారి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు.చిట్ ఫండ్ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రావు పై పలు కేసులు నమోదు చేసి, రెండు సార్లు జైలుకు కూడా పంపించారు. మరో రెండు కేసుల్లో శ్రీనివాసరావు, ఆయన భార్య శ్రీవిద్య నిందితులుగా ఉన్నారు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. శ్రీవిద్య అమెరికా నుంచి వస్తుండగా బెంగుళూరు ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసి, హనుమకొండ జిల్లా జడ్జి ముందు హాజరుపరిచి నర్సంపేట జైలుకు తరలించునట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ రంజిత్ తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**ఫిబ్రవరి 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ పశ్చిమ నియోజకర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది, సోమవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రజాపాలనకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాజీపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామి ఆధ్వర్యంలో పలువు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బాలసముద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరినవారిని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కండువా ఒంటి మీద ఉండడం ఒక గౌరవప్రదం అని అ గౌరవాన్ని అలాగే కాపాడాలని కోరారు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనని అన్నారు. ప్రతి నిమిషం అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అబూబకర్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్వర్, షేక్ గులాం రసూల్, యూసుఫ్, రాజు, విఘ్నేశ్, రవి తో పాటుగా సుమారు 40 మంది నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

